విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
EPAPER.MANAVAARTHA.NET
MANA VAARTHA
Telangana | సంపుటి:1, సంచిక:90 | volume::1, Issue:90 | బుధవారం 29 అక్టోబర్ 2025 పేజీలు : 8 వెల : 3.00

## రాష్ట్రంలోని ప్రాజెక్టులపై సమగ్ర అధ్యయనం



**– డ్యామ్‌ల భద్రతపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష...**
**– బ్యారేజీల మరమ్మత్తులకు ప్రణాళికలు: బాధ్యత ఏజెన్సీలదే...**

**హైదరాబాద్, అక్టోబర్ 28:**తెలంగాణ రాష్ట్రంలోని నీటి పారుదల ప్రాజెక్టులన్నింటిపైనా సమగ్రమైన అధ్యయనం పూర్తి చేసి, తగిన నివేదికలను తయారు చేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టుల వారీగా సమగ్ర విశ్లేషణలు జరగాలని ఆయన స్పష్టం చేశారు. ఇటీవల కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సి.ఆర్. పాటిల్ 'కాంప్రహెన్సివ్ డ్యామ్ సేఫ్టీ ఎవల్యూషన్'కు సంబంధించి రాసిన లేఖపై ముఖ్యమంత్రి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి ఉన్నత స్థాయి సమావేశంలో సమీక్షించారు. కేంద్ర మంత్రి లేఖలో ప్రస్తావించిన అంశాలను అధికారులకు వివరించిన ముఖ్యమంత్రి, అందుకు అనుగుణంగా ప్రాజెక్టుల వారీగా సమగ్ర వివరాలతో విశ్లేషణలు జరగాలని, రాష్ట్రంలోని అన్ని డ్యామ్‌లపైనా స్టేటస్ రిపోర్ట్‌లను తయారు చేయాలని ఆదేశాలిచ్చారు. ఈ ఉన్నత స్థాయి సమావేశంలో సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డ బ్యారేజీల ప్రస్తుత పరిస్థితిపైనా ముఖ్యమంత్రి సమీక్షించారు. కూలిపోయిన/దెబ్బతిన్న బ్యారేజీల మరమ్మత్తులకు అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేయాలని, మరమ్మత్తులకు సంబంధించిన బాధ్యత ఆయా నిర్మాణ సంస్థలే (సంబంధిత ఏజెన్సీలే) వహించేలా చూడాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ప్రాజెక్టుల వారీగా రూపొందించే పూర్తిస్థాయి నివేదికల ఆధారంగా, తదుపరి తీసుకోవాల్సిన చర్యలపై నవంబర్ రెండో వారంలో మరోసారి సమీక్ష సమావేశం నిర్వహించాలని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా నిర్ణయించారు.తుమ్మిడిహట్టి వద్ద చేపట్టాల్సిన ప్రాజెక్టుపై కూడా ముఖ్యమంత్రి సమీక్షలో చర్చించారు. తుమ్మిడిహట్టి నుంచి సుందిళ్ల వరకు 80 టీఎంసీల నీటిని తరలించడానికి వీలుగా ప్రాజెక్టుకు అవసరమైన సమగ్ర ప్రణాళికలను తయారు చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఈ ప్రణాళికలు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సాగునీరు, తాగునీరు అందించే విధంగా ఉండాలని చెప్పారు. ఇందుకు ఇప్పటికే ఉన్న పాత పనులను ఉపయోగించుకుంటూ ముందుకు వెళ్లడానికి వీలుగా అంచనాలను తయారు చేయాలని సూచించారు. అలాగే, సుందిళ్లను మరమ్మత్తు చేసి వినియోగంలోకి తీసుకొచ్చి శ్రీపాద ఎల్లంపల్లికి నీటిని తరలించేందుకు అవసరమైన ప్రణాళికలు, అంచనాలు సిద్ధం చేయాలని కూడా ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

## నగరంలో ఆక్రమణల తొలగింపులో 'హైడ్రా' దూకుడు



**– 1.27 ఎకరాల పార్కుకు విముక్తి...**

హైదరాబాద్ : నగరంలోని వేర్వేరు ప్రాంతాల్లోని ప్రభుత్వ స్థలాల ఆక్రమణలను హైడ్రా సంస్థ మంగళవారం తొలగించింది. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా క్షేత్ర స్థాయిలో పరిశీలించిన అనంతరం, హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాల మేరకు ఈ చర్యలు తీసుకుంది. రంగారెడ్డి జిల్లా సరూర్‌నగర్ మండలం, కర్మన్‌ఘాట్ విలేజ్‌లోని హస్తినాపురం నార్త్ ఎక్స్‌టెన్షన్ కాలనీలో ఏకంగా 1.27 ఎకరాల పార్కు స్థలాన్ని కబ్జా చేశారంటూ కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. పార్కు స్థలాన్ని లేఔట్‌లో చూపించి, తర్వాత ప్లాట్లుగా విక్రయిస్తున్నారనే ఫిర్యాదును విచారించి, హైడ్రా సిబ్బంది ఆక్రమణలను తొలగించారు. ఆ స్థలం చుట్టూ ఫెన్సింగ్ వేసి, కాపాడినట్టు బోర్డులు ఏర్పాటు చేశారు.అదేవిధంగా, శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని చందానగర్ సర్కిల్, గంగారాం కాలనీలో కూడా హైడ్రా ఆక్రమణల తొలగింపు చేపట్టింది. 1974లో సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ వేసిన సుభాష్‌నగర్ లే ఔట్‌లో, 700 గజాల స్థలాన్ని ప్రజావసరాల కోసం కేటాయించారు. అయితే, పేదల కోసం ఉద్దేశించిన ఈ స్థలంలో ఒక బడాబాబు పాగా వేసి, దానిని ప్లాట్లుగా మార్చారు. ఈ ఆక్రమణలకు గురైన సుమారు 500 గజాల ప్రజావసరాల స్థలాన్ని కాపాడాలని అక్కడి నివాసితులు ప్రజావాణిలో ఫిర్యాదు చేయగా, హైడ్రా అధికారులు ఆక్రమణలు తొలగించి, స్థలానికి ఫెన్సింగ్ వేశారు.

## రాజ్ భవన్‌లో వివిధ వర్గాల ప్రముఖులతో గవర్నర్ భేటీ



హైదరాబాద్ : తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మంగళవారం రాజ్ భవన్‌లో వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, ప్రతినిధి బృందాలతో సమావేశమయ్యారు. ఈ సమావేశాలలో ముఖ్యంగా, యునైటెడ్ క్రిస్మస్ సెలబ్రేషన్స్ కమిటీ–2025 కోశాధికారి ప్రవీణ్ థామస్ జాన్ మరియు ఇతర సభ్యులు మర్యాదపూర్వకంగా గవర్నర్‌ను కలిశారు. అనంతరం, 'స్విచ్‌కో సస్టైనబిలిటీ' సంస్థ వ్యవస్థాపక సీఈఓ అయిన అక్షయ్ దేశ్‌పాండే మరియు ఇతరులు గవర్నర్‌తో సమావేశమై, సస్టైనబిలిటీ (సుస్థిరత) అంశాలపై చర్చించారు. గవర్నర్‌ను కలిసిన వారిలో రాజకీయ ప్రముఖులు కూడా ఉన్నారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఉపాధ్యక్షురాలు మరియు ఆదిలాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జి అయిన ఎ. సుగుణ నేతృత్వంలోని ప్రతినిధి బృందం గవర్నర్‌ను కలిసి వివిధ రాజకీయ మరియు సామాజిక అంశాలపై చర్చించారు. గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ రోజువారీ కార్యకలాపాలలో భాగంగా వివిధ వర్గాల ప్రముఖులతో భేటీ అయ్యి, వారి సమస్యలను, అభిప్రాయాలను తెలుసుకున్నారు.

## నల్గొండలో కన్నబిడ్డ విక్రయ ఘటన: మంత్రి సీతక్క సీరియస్



**– నివేదిక ఇవ్వాలని ఆదేశం...**

హైదరాబాద్ : నల్గొండ జిల్లాలో చోటుచేసుకున్న కన్నబిడ్డ విక్రయ ఘటనపై మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ (సీతక్క) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పిల్లల అమ్మకాలు, అక్రమ దత్తతలపై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తున్నప్పటికీ ఇలాంటి దారుణ ఘటనలు చోటు చేసుకోవడం పట్ల ఆమె తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై వెంటనే స్పందించిన మంత్రి సీతక్క, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, డైరెక్టర్ శృతి ఓజాతో ఫోన్‌లో మాట్లాడి వెంటనే పూర్తి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. శిశువును తక్షణమే సంరక్షణలోకి తీసుకోవాలని, ఆ తల్లి పరిస్థితిని తెలుసుకోవాలని అధికారులను సూచించారు. ఈ ఘటనకు సంబంధించి ఏమైనా అధికారుల నిర్లక్ష్యం ఉంటే, వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. "తల్లి –బిడ్డల రక్షణ మా ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యం. పేదరికం లేదా అజ్ఞానం కారణంగా ఇలాంటి దారుణాలు జరగడం మనసుకు బాధ కలిగిస్తుంది. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తప్పవు" అని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీ మరియు బాలల సంరక్షణ కేంద్రాల ద్వారా అవగాహన కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టాలని ఆమె అధికారులకు సూచించారు. అక్రమ పిల్లల విక్రయాలు, అక్రమ దత్తత వంటి అన్యాయాలను నిరోధించడానికి సమాజం కూడా ముందుకు రావాలని మంత్రి ఈ సందర్భంగా ప్రజలకు పిలుపునిచ్చారు.

## వరంగల్ ఎంజీఎం సూపరింటెండెంట్‌గా డాక్టర్ హరీశ్ చంద్రా రెడ్డి నియామకం



హనుమకొండ : వరంగల్‌లోని ప్రముఖ వైద్యశాల అయిన మహాత్మా గాంధీ మెమోరియల్ హాస్పిటల్ సూపరింటెండెంట్‌గా డాక్టర్ హరీశ్ చంద్రా రెడ్డిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణలోని అతిపెద్ద బోధనాసుపత్రులలో ఒకటిగా, వరంగల్ మరియు చుట్టుపక్కల జిల్లాల ప్రజలకు వైద్య సేవలు అందించడంలో ఎంజీఎం ఆసుపత్రి కీలక పాత్ర పోషిస్తోంది. ఈ నేపథ్యంలో, ఆసుపత్రి పాలనా వ్యవహారాలలో మరింత సమర్థతను, మెరుగైన పర్యవేక్షణను, రోగులకు నాణ్యమైన సేవలను అందించే లక్ష్యంతో ప్రభుత్వం ఈ కీలక నియామకం చేపట్టింది. డాక్టర్ హరీశ్ చంద్రా రెడ్డి తక్షణమే బాధ్యతలు స్వీకరించి, ఆసుపత్రిలో ప్రస్తుతం ఉన్న వసతులు, వైద్య సేవలు, సిబ్బంది పనితీరు వంటి అంశాలపై పూర్తిస్థాయి సమీక్ష నిర్వహించాలని ప్రభుత్వం తన ఉత్తర్వులలో స్పష్టం చేసింది. కొత్త సూపరింటెండెంట్ సారథ్యంలో ఎంజీఎం ఆసుపత్రి సేవలు మరింత మెరుగుపడతాయని, ప్రజల అంచనాలకు అనుగుణంగా ఆసుపత్రి పని చేస్తుందని వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## పత్తి రైతుల సమస్యలపై సీసీఐని కలిసిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



**– కనీస మద్దతు ధర పెంపు, కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు డిమాండ్...**

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర పత్తి రైతులు ఎదుర్కొంటున్న తీవ్రమైన సమస్యలపై రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ముంబైలోని కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కార్యాలయంలో చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ లలిత్ కుమార్ గుప్తాను కలిసి చర్చించారు. ఈ సందర్భంగా ఆయన రైతుల సమస్యలను వివరిస్తూ ఒక లేఖను అందజేశారు. రాష్ట్రంలో పత్తి పంట సాగు విస్తీర్ణం 45 లక్షల ఎకరాలకు పైగా ఉందని, అయితే ఈ సీజన్‌లో అకాల వర్షాలు, తుపాను ప్రభావం, పురుగు దాడులు, మరియు పెరిగిన ఉత్పత్తి ఖర్చుల కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోయారని మంత్రి వివరించారు. పత్తికి కనీస మద్దతు ధర ప్రకటించినా, మార్కెట్‌లో రైతులు దాన్ని పొందలేకపోతున్నారని ఆయన సీసీఐ దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వెంటనే జోక్యం చేసుకోవాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. ముఖ్యంగా, ధరను పెంచడం, ప్రతి పత్తి సాగు జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం, గత సీజన్ల బకాయిలను తక్షణమే విడుదల చేయడం వంటి చర్యలు చేపట్టాలని కోరారు. అంతేకాకుండా, పంట నష్టపోయిన రైతులకు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలని, పురుగు నిరోధక విత్తనాలపై పరిశోధన మరియు పంపిణీని బలోపేతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తెలంగాణ పత్తి రైతుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం మరియు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తక్షణ చర్యలు తీసుకుంటాయని ఆశిస్తున్నట్లు మంత్రి తెలిపారు.

## హరీశ్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ మృతి



హైదరాబాద్ తెలంగాణ మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యులు టి. హరీశ్ రావు ఇంట తీవ్ర విషాదం నెలకొంది. అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన తండ్రి తన్నీరు సత్యనారాయణ (78) మంగళవారం తుదిశ్వాస విడిచారు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర రావు (కేసీఆర్) వెంటనే హరీశ్ రావు నివాసానికి చేరుకుని సత్యనారాయణ పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. కేసీఆర్ ఏడవ సోదరి భర్త అయిన సత్యనారాయణతో తన అనుబంధాన్ని స్మరించుకొని, కుటుంబ సభ్యులను పరామర్శించారు. సత్యనారాయణ మృతి పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, ఏపీ మంత్రి నారా లోకేశ్, తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ సహా పలువురు ప్రముఖులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. వీరంతా హరీశ్ రావుతో ఫోన్‌లో మాట్లాడి, లేదా నేరుగా కలిసి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కష్టకాలంలో హరీశ్ రావు కుటుంబానికి మనోధైర్యం కలగాలని నేతలంతా ఆకాంక్షించారు.

## కొనుగోలు కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలి

**-వర్షాల నేపథ్యంలో వరి కోతలు రైతులు తాత్కాలికంగా వాయిదా వేసుకోవాలి...**
**-సరైన తేమ శాతం వచ్చిన ధాన్యం కొనుగోలు చేయాలి...**
**-ముష్టిపల్లిలో మెప్మా కొనుగోలు కేంద్రం తనిఖీ....**



**రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ - 28 (మన వార్త ప్రతినిధి)**జిల్లాలోని పంట ఉత్పత్తుల కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని వసతులు కల్పించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని మెప్మా ఆద్వర్యంలో ముష్టిపల్లిలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఇంచార్జి కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇంత వరకు ఎంత ధాన్యం వచ్చింది? ఎంత కొనుగోలు చేశారో ఆరా తీశారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లో తప్పనిసరిగా టెంట్, నీటి, విద్యుత్ సరఫరా వసతి కల్పించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో ఎక్కడా చెత్తాచెదారం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. సరైన తేమ శాతం 17 వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వర్షాల నేపథ్యంలో ఇంకా వరి కోతలు మొదలు పెట్టని రైతులు రెండు రోజుల పాటు వాయిదా వేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, సిరిసిల్ల తహసిల్దార్ మహేష్ కుమార్, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు చిత్తశుద్ధితో వైద్య సేవలు అందించాలి

**-బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలి...**
**-ఇంఛార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్...**
**-సిరిసిల్ల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సందర్శించిన ఇంఛార్జి కలెక్టర్...**
**-సదరం శిబిరం పరిశీలన...**



**రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ - 28 ( మన వార్త ప్రతినిధి)** వైద్యులు రోగులకు చిత్తశుద్ధితో వైద్య సేవలు అందించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఇంచార్జి కలెక్టర్ మంగళవారం సందర్శించారు. ముందుగా దవాఖానలోని మెటర్నిటీ, ఆప్తమాలజీ, ఎమర్జెన్సీ వార్డులు, రక్త పరీక్షల ల్యాబ్ ను పరిశీలించారు. వైద్య సేవలు పొందుతున్న వారితో మాట్లాడి, వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ప్రతీ ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని, ఆసుపత్రికి వచ్చే రోగులకు చిత్తశుద్ధితో సేవలు అందించాలని వైద్యులు, సిబ్బందికి ఆదేశించారు. రోగులకు మెరుగైన, సంతృప్తికరమైన వైద్య సేవలు అందించడం వైద్యుల ప్రథమ కర్తవ్యంగా భావించాలని సూచించారు. శిబిరానికి ఎందరు వచ్చారు? దవాఖానలోని గ్రౌండ్ ఫ్లోర్ లో ఆర్థోకి సంబంధించిన సదరం శిబిరం నిర్వహిస్తుండగా, ఇంచార్జి కలెక్టర్ పరిశీలించారు. సదరం రిజిస్ట్రేషన్లు, వైద్య పరీక్షలు, వివరాల నమోదు, తదితర అంశాలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. శిబిరానికి వచ్చిన వారితో మాట్లాడి సౌకర్యాల తీరును ఆరా తీశారు. మొత్తం 50 మందికి ఆర్థోకి సంబంధించిన పరీక్షలు చేస్తున్నామని ఇంచార్జి కలెక్టర్ దృష్టికి అధికారులు తీసుకువెళ్ళారు. సదరం శిబిరానికి రావడానికి మీరు ఎప్పుడు స్లాట్ బుక్ చేసుకున్నారు? ఈరోజు శిబిరానికి రావాలని మా సిబ్బంది మీకు ఫోన్ చేశారా లేదా అని ఆరా తీశారు. శిబిరం నిర్వహణకు సంబంధించిన వివరాలను వైద్యులను, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. శిబిరానికి వచ్చే వారి కోసం గదిలో మౌలిక వసతులు కల్పించాలని, ఫర్నిచర్ ఇతర ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. దివ్యాంగులకోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు. కార్యక్రమంలో జీ జీ హెచ్ సూపరింటెండెంట్ ప్రవీణ్, డీఆర్డీఓ శేషాద్రి, వైద్యులు సంతోష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, డీపీఎం రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పత్తి రైతుల రాష్ట్ర కో కన్వీనర్ గా చెల్పూరి రాము...

**జమ్మికుంట, అక్టోబర్ 28( మన వార్త ప్రతినిధి):**తెలంగాణ పత్తి రైతుల రాష్ట్ర కో కన్వీనర్ గా చెల్పూరి రాము ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జనగామ జిల్లాలో సెప్టెంబర్ 26 తేదీన జరిగిన పత్తి రైతుల రాష్ట్ర సదస్సులో రాష్ట్ర కో కన్వీనర్ గా కరీంనగర్ జిల్లాకు చెందిన చెల్పూరి రాము ను



ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సదస్సులో ముఖ్యఅతిథిగా ఆల్ ఇండియా కిసాన్ సభ కేంద్ర కమిటీ సభ్యులు జూలకంటి రంగారెడ్డి సమక్షంలో జరిగింది. తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మూడ్ శోభన్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ, నా పైన నమ్మకం తో నన్ను పత్తి రైతుల రాష్ట్ర కోకన్వీనర్ గా రెండోసారి ఎన్నుకున్నందుకు జూలకంటి రంగారెడ్డి కి, మరియు మూడు శోభన్ కి వివిధ జిల్లాల పత్తి రైతులకు ప్రతినిధులకు ప్రత్యేక విప్లవ వందనాలు అని తెలిపారు. సిసిఐ ద్వారా పత్తికొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి, కాపాస్ కిసాన్ యాప్ అమలు వెనక్కి తీసుకోవాలి, రైతులు పండించిన పత్తి పంటను ఎక్కడైన స్వేచ్ఛగా విక్రయించే అవకాశం కల్పించాలి, రైతులు పండించిన పత్తికి తేమ తో సంబంధం లేకుండా సిసిఐ కొనుగోలు చేయాలి, పత్తి దిగుమతి పై ఉన్న 11 శాతం సుంకాన్ని కొనసాగించాలి, క్వింటాల్ పత్తికి రూ. 10,075 ధర నిర్ణయించాలి, పత్తి కొనుగోలు బాధ్యత నుండి తప్పుకోవడానికే ధరల వ్యత్యాస పథకం, పత్తి క్వింటాకు రూ. 475, బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వర్షాలతో తడిసి ముద్దయిన పత్తి పంటలకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పంటల సందర్శన యాత్రలు,. రాష్ట్రవ్యాప్తంగా సిసిఐ రీజినల్ కార్యాలయాల ఎదుట ఆందోళనలు నవంబర్ 10 న వరంగల్, నవంబర్ 17న ఆదిలాబాద్ ,మహబూబ్ నగర్ 3. నవంబర్ 10 నుండి 30 వరకు రాష్ట్రవ్యాప్తంగా కపాస్ కిసాన్ యాప్ అమలు వెనక్కి తీసుకోవాలని, యాప్ తో నిమిత్తం లేకుండా సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాల్లో రైతులు తెచ్చిన పత్తిని కొనుగోలు చేయాలని, రైతుల పత్తిని తేమ క్వాలిటీ పేరుతో రిజెక్ట్ చేయకుండా కొనుగోలు చేయాలని సందర్శనలుకేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను సీసీఐని నీరుగారిచే ప్రయత్నాలను రైతాంగంలో ఎండగట్టి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని, ఈ సందర్భంగా కార్యాచరణ ను తెలిపారు.

## గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు చేతులమీదుగా రైతు సంఘ కార్యదర్శి బచ్చలకూర శ్రీ నివాసరావు సన్మానం

**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 27 (మనవార్త ప్రతినిధి)** 25 అక్టోబర్ 2025న సుజాతనగర్‌లో జరిగిన తెలంగాణ రైతు సంఘ మండల మహాసభలో మండల కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన బచ్చలకూర శ్రీనివాసరావును, ఈరోజు వేపలగడ్డలో వారి స్వగ్రామం



నానికి విచ్చేసిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు సన్మానించారు. ఈ సందర్భంగా పెద్దమ్మగుడి ధర్మకర్త మండలి సభ్యుడు ఆదేపు చిన్న వెంకటరామయ్య మాట్లాడుతూ ౦ "బచ్చలకూర శ్రీనివాసరావు రైతుల సమస్యల పరిష్కారంలో ముందుండి పనిచేసే క్రమశిక్షణ గల నాయకుడు. రైతు క్షేమం కోసం నిరంతరం పోరాడుతున్నాడు" అని అన్నారు. బీసీ సంఘం నాయకుడు మెట్టెల సైదు బాబు మాట్లాడుతూ ౦ "శ్రీనివాసరావు నిజాయితీ, సేవాభావం కలిగిన నాయకుడు. ఆయన నాయకత్వంలో రైతు సంఘం మరింత బలపడుతుంది" అని పేర్కొన్నారు. గ్రామ సెక్రటరీ కొంపెల్లి ఐలయ్య మాట్లాడుతూ "బచ్చలకూర శ్రీనివాసరావు ఎప్పుడూ ప్రజల్లో ఉంటూ రైతుల అభ్యున్నతికే కృషి చేస్తున్నాడు. ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో ఆయన ధైర్యం ప్రతి యువతకు ఆదర్శం" అని తెలిపారు. సుజాతనగర్ మండల సీపీఎం మండల కమిటీ సభ్యుడు ఉడుగుల శ్రీకాంత్ మాట్లాడుతూ ౦ "రైతు ఉద్యమాల్లో ముందుండే బచ్చలకూర శ్రీనివాసరావు వంటి నాయకులు గ్రామీణాభివృద్ధికి వెన్నుదన్నుగా నిలుస్తున్నారు. రైతు సంఘం బలోపేతానికి ఆయన కృషి ప్రశంసనీయమైనది" అని అభిప్రాయపడ్డారు. అలాగే సీఐటీయూ జిల్లా నాయకుడు చిన్నబోయిన గంగయ్య మాట్లాడుతూ ౦ "రైతుల హక్కుల కోసం శ్రమించే శ్రీనివాసరావు వంటి నాయకులు గ్రామాల్లో ఐక్యతను పెంచుతున్నారు" అని అన్నారు. కసనబోయిన లింగయ్య మాట్లాడుతూ ౦ "రైతు సమస్యల పరిష్కారం కోసం ఎప్పుడూ ముందుండే నాయకుడే శ్రీనివాసరావు. ఆయన సాదాసీదా జీవన విధానం అందరికీ స్ఫూర్తిదాయకం" అని పేర్కొన్నారు. చిన్నబోయిన అంజి మాట్లాడుతూ ౦ "రైతు సంఘం బలోపేతానికి శ్రీనివాసరావు కృషి అనితరసాధ్యం. గ్రామీణ స్థాయిలో ఆయనకు ఉన్న ఆదరణ ఆయన సేవాభావానికి నిదర్శనం" అని అన్నారు. కార్యక్రమంలో స్థానిక రైతులు, యువత, నాయకులు భారీగా పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీష్ రావు తండ్రి సత్యనారాయణ కి మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఘన నివాళులు



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, అక్టోబర్ 28 మన వార్త** :మాజీ మంత్రి, సిద్ధిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు తండ్రి స్వర్గీయ సత్యనారాయణ పార్థివదేహానికి మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఘన నివాళులు అర్పించారు. కోకాపేట్‌లోని క్రిన్స్ విల్లాస్ వద్ద పార్థివదేహాన్ని సందర్శించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి స్వర్గీయ సత్యనారాయణ పార్థివదేహంపై పూలదండ వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం మాజీ మంత్రి హరీష్ రావు ని పరామర్శించి, ఆయన తండ్రి మరణం పట్ల తన గాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. సత్యనారాయణ ఓ సాధుస్వభావి వ్యక్తి. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, హరీష్ రావు కుటుంబ సభ్యులు ఈ వేదనను తట్టుకోగల శక్తి పొందాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను అని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు జగదీష్ గౌడ్, మురుగేష్, బీఆర్ఎస్ నాయకులు బద్దం పరశురాం రెడ్డి, రావుల అంజయ్య, జేపీసీ వెంకన్న, మేకల రాము యాదవ్, అనిల్ కిషోర్ గౌడ్, డోలి రమేష్, తోట నరేందర్ రెడ్డి, లక్ష్మణ్ యాదవ్, శోభన్ బాబు, మారెడ్డి రాజశేఖర్ రెడ్డి, సంపత్ యాదవ్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్లో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన జిల్లా అడిషనల్ ఎస్పి మహేందర్...

**-అన్ని దానాల కన్నా రక్తదానం మహా గొప్పది అడిషనల్ ఎస్పీ మహేందర్...**

**చిన్న శంకరంపేట అక్టోబర్ 28 ( మన వార్త ప్రతినిధి)** సమాజ రక్షణ కోసం ప్రాణాలను అర్పించిన పోలీస్ అమర వీరుల త్యాగాలను ఎప్పటికీ మర్చిపోలేమని జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ పేర్కొన్నారు. పోలీస్ అమర వీరుల జ్ఞాపకార్థంగా చేగుంట పోలీస్



శాఖ ఆధ్వర్యంలో మానవతా సేవగా రక్తదాన శిబిరం నిర్వహించారు. రక్తదానం చేసిన వారికి ప్రశంస పదాలను జిల్లా అడిషనల్ ఎస్పి మహేందర్ తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ చేతుల మీదుగా అందజేశారు, ఈ రక్తదాన శిబిరంలో తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్, ఎస్సైలు చైతన్య కుమార్ రెడ్డి నారాయణ గౌడ్ సుభాష్ గౌడ్ తోపాటు ప్రముఖ సంఘ సేవకులు పురంజ్యోతి బీఆర్ఎస్ యువ నాయకులు డిష్ రాజులతోపాటు వివిధ పార్టీ నాయకులు యువజన సంఘాల సభ్యులు పోలీస్ సిబ్బంది రక్తదానం చేశారు, ఈ కార్యక్రమాన్ని జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ , తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీసు అమరవీరులకు నివాళులు అర్పిస్తూ తలసీమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమాజ రక్షణ కోసం ప్రాణాలను అర్పించిన పోలీస్ అమర వీరుల త్యాగాలను ఎప్పటికీ మరవరాదన్నారు. అమర వీరుల స్ఫూర్తితో నిర్వహించిన రక్త కార్యక్రమంలో పోలీసులు మాత్రమే కాకుండా ప్రతి పౌరుడు సేవా భావంతో ముందుకు వచ్చినందుకు అభినందలు తెలిపారు. రక్తదానం అనేది ఒక ప్రాణానికి కొత్త జీవం ఇస్తుందని తలసీమియా వ్యాధి తో బాధ పడుతున్న వారికి రక్తదానం చేసిన ప్రతి ఒక్కరి రక్తం ఉపయోగపడుతుందని అన్నారు. తలసీమియా బాధిత పిల్లలు జీవితాంతం ఇతరుల రక్తంపై ఆధారపడుతూ ఉంటారని ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ సంవత్సరానికి కనీసం రెండుసార్లు రక్తదానం చేయడం ద్వారా ఇతరుల ప్రాణం కాపాడిన వాళ్ళమవుతామన్నారు . రక్తదానం చేయడం ద్వారా మన రక్తం పునరుత్పత్తి అవుతూ ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది అన్నారు. పోలీస్ విధులు నిర్వహిస్తూ అమరులైన ప్రతి ఒక్క పోలీస్ కుటుంబానికి పోలీస్ శాఖ ఎప్పుడు అండగా ఉంటుందని వారి త్యాగాలు మర్చిపోలేనదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ ,సిఐలు వెంకటరాజ గౌడ్, ఆర్.కృష్ణ ఎస్సైలు చైతన్య కుమార్ రెడ్డి , సుభాష్ గౌడ్ ,నారాయణ, శివానందం, తో పాటు పోలీస్ సిబ్బంది, వివిధ పార్టీల నాయకులు, యువజన సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన

**-ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డిలి...**

**అక్టోబర్ 28 హన్మకొండ జిల్లాబీ నడికూడా మండలం (మన వార్త ప్రతినిధి)** నడికూడా మండలం రామకృష్ణాపురం గ్రామంలో



పౌర సరఫరాల సంస్థ మరియు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ(ఐకెపి) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి, ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గన్ని బ్యాగ్స్ కొరత లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, ఎలాంటి ఇబ్బందులు ఉన్నా నా దృష్టికి తీసుకురావాలని అధికారులకు తెలిపారు. ఏ గ్రేడ్‌కు రూ. 2389, కామన్ రకానికి రూ. 2369 ధర చెల్లిస్తుందని, రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు. సన్న రకం ధాన్యానికి రూ. 500 బోనస్ అందిస్తున్నట్లు ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం 17 మ్యాచర్ ఉండాలి అని అన్నారు.

# వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**మల్యాల, అక్టోబర్ 28 (మన వార్త ప్రతినిధి)**మల్యాల మండలంలోని మద్దుట్ల, గొర్రెగుండం, ఓబులాపూర్ గ్రామాల్లో ప్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్ మంగళవారం ప్రారంభించారు. స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ధాన్యాన్ని త్వరగా కొనుగోలు చేయడానికి కేంద్రాలను ప్రారంభించినట్లు ఈ సందర్భంగా చైర్మన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెల్మ లక్ష్మారెడ్డి, మ్యాక లక్ష్మణ్, మిలటరీ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ అభివృద్ధికి లక్ష రూపాయలు విరాళం



**భద్రాచలం, అక్టోబర్ 27(మన వార్త ప్రతినిధి)**భద్రాచలం పట్టణంలోని గోల్డ్ స్మిత్ కాలనీలో గల శ్రీగోవింద సమేత పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి దేవస్థానం అభివృద్ధి నిమిత్తం కమిటీ సభ్యుడు అనుగోజు నరసింహ చారి ఒక లక్ష రూపాయలు విరాళాన్ని అందించారు. ఆలయ ప్రాంగణంలో అర్చకుని నివాస గృహ నిర్మాణానికి ఈ విరాళాన్ని సోమవారము అందించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు నరసింహ చారిని శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు అనుగోజు నాగభూషణ చారి, కార్యదర్శి హరినాథ్, బొడ్డోజ శ్రీను, బండారు రమణయ్య, ఆకుల రామారావు, సప్పిడి సత్యనారాయణ, కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు అనుగోజు మధు, ప్రధాన కార్యదర్శి అప్పారి రాము, ఇల్లా సత్యనారాయణ, కడార్ల రాము, ఇల్లా దుర్గారావు, అరటి కట్ల రాము, వేల్పకొండ సత్తిబాబు, నరసింహ చారి కుమారులు అనుగోజు వినోద్ కుమార్, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలలో ఆన్లైన్లో కామర్స్ వేబినార్



**గంభీరావుపేట అక్టోబర్ 28 మన వార్త ప్రతినిధి.**గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వారి సౌజన్యంతో, కామర్స్ డిపార్ట్మెంట్ విభాగ అధ్యాపకులు మనోహర్, మహేష్, జగన్నాథం ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్. విజయలక్ష్మి అధ్యక్షతనను ఆన్లైన్లో ముఖ్యవక్తులుగా రీతు బాల మేడం వివరించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, సెబి మరియు డి మార్ట్ లో ఎకౌంటు, సోషల్ మీడియాలో జరుగుతున్నటువంటి మోసాలు, షేర్ మార్కెట్ పై అవగాహన, మరియు ఇన్వెస్ట్మెంట్ గురించి విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్. ఎం. ప్రభాకర్ , అధ్యాపకులు మరియు అధ్యాపకేతర బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన తహశీల్దార్ మాలతి...



**చిన్న శంకరంపేట అక్టోబర్ 28( మన వార్త ప్రతినిధి )**చిన్న శంకరంపేట మండలం జంగారాయి సొసైటీ పరిధిలోని గవ్వలపల్లి, జంగారాయి గ్రామాలలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను చిన్న శంకరం పేట తహసిల్దార్ మాలతి మంగళవారం తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన ధాన్యాన్ని ఆమె పరిశీలించారు కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని రైతులకు సరిపడా టార్పాలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని ఆమె నిర్వాహకులకు సూచించారు, ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలలోనే రైతులు తాము పండించిన ధాన్యాన్ని విక్రయించుకోవాలని, నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, ప్రభుత్వం రైతుల శ్రేయస్సు కొరకే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మంచి గిట్టుబాటు ధర కల్పిస్తుందని, ఏ గ్రేడ్ రకానికి 2389 బి గ్రేడ్ రకానికి 2369 క్వింటాల్కు చెల్లిస్తుందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు, ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మాలతి తో పాటు రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజు సొసైటీ సీఈవో బాలకిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ప్రభుత్వ ఉద్యోగి నిజాయితీగా పని చేయాలి...

**-తహశీల్దార్ మాలతి...**

**చిన్న శంకరంపేట అక్టోబర్ 28 ( మన వార్త ప్రతినిధి)**ప్రతి ప్రభుత్వ ఉద్యోగి నిజాయితీగా పని చేయాలని ఉద్యోగి నిక్కచిగా పనులు నిర్వహించాలని, ఎలాంటి అవకతవకలకు తావివ్వకుండా పనిచేయాలని తహశీల్దార్ మాలతి సూచించారు, చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో విజిలెన్స్ అవగాహన కార్యక్రమంలో భాగంగా రెవెన్యూ అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు, పారదర్శకత జవాబుదారితనం మరియు న్యాయం ఆధారంగా మంచి కార్పోరేట్ పాలనకు కట్టుబడి ఉంటామని ఉద్యోగులందరికీ నీతి నియమావలిని అవలంబిస్తామని, వ్యాపార నిర్వహణలో సంబంధిత చట్టాలు నియమాలు మరియు సమ్మతి విధానాలకు కట్టుబడి ఉంటామని సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మాలతీ తో పాటు రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు రాజు, వినయ్, జూనియర్ అసిస్టెంట్ మధు, జి పి ఓ లు మహేష్, రాజు, యాదయ్య, వెంకటేశం, నాగరాజు, ఎల్లం, తదితరులు పాల్గొన్నారు.




# ప్రజలను మభ్య పెట్టేందుకే బిఆర్ఎస్ ధర్నా




**పెబ్బేరు.అక్టోబర్ 28 (మన వార్త ప్రతినిధి)** తమ ఉనికిని కాపాడుకునేందుకు ధర్నాలు చేస్తూ ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రయత్నం చేస్తోందని పెబ్బేరు కాంగ్రెస్ నాయకులు విమర్శించారు. మంగళవారం పెబ్బేరు ప్రెస్ క్లబ్లో నిర్వహించిన ప్రెస్ మీట్లో మాట్లాడారు.ఇటీవల మున్సిపల్ అధికారులు,పెబ్బేరు కాంగ్రెస్ నాయకులతో భేటీ అయిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి ఈ నెల 29 నుంచి రోడ్డు విస్తరణ పనులు ప్రారంభిస్తారని ప్రకటించడంతో ఎక్కడ తమ ఉనికి పోతుందోనన్న భయంతో బీఆర్ఎస్ నాయకులు ధర్నా చేశారని మండిపడ్డారు.రోడ్డు విస్తరణ పనులు బీఆర్ఎస్ పాలకవర్గం ఉన్న సమయంలోనే ప్రారంభమయ్యాయి.నిధులు ఉండి,టెండర్ల ప్రకియ పూర్తయినా రోడ్డు నిర్మాణం చేపట్టలేకపోయారని అన్నారు. బాధితుల ఇండ్లను నిర్దక్షిణ్యంగా కూలగొట్టారు..రహదారి విస్తరణకు అడ్డుగా తమ పార్టీ వాళ్ల ఇళ్లను మాత్రం తొలగించలేక కాంగ్రెస్ ప్రభుత్వంపై,ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డిపై దుమ్మెత్తి పోస్తున్నారని మండిపడ్డారు.పదేళ్ల పాలనలో పెబ్బేరుకు 30 పడకల ఆసుపత్రిని మంజూరు చే యించుకోలేక పోయారని వాపోయారు.మేఘా రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచిన సంవత్సరంలోపే పెబ్బేరుకు 30 పడకల ఆసుపత్రి నిర్మాణానికి రూ.11 కోట్లు మంజూరు చేయించారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ పాలకవర్గం మున్సిపాలిటీలో మిగులుగా ఉన్న రూ.4 కోట్లను దుర్వినియోగం చేసి స్వప్రయోజనాలకు వాడుకున్నారని ఆరోపించారు.రాష్ట్రంలో ఏ ఎమ్మెల్యే చేయనంతగా వనపర్తిని ఎమ్మెల్యే మేఘా రెడ్డి అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తుంటే బీఆర్ఎస్ నాయకులు అభివృద్ధికి సహకరించాల్సింది పోయి అడ్డు పడుతున్నారని వాపోయారు. రాష్ట్రంలో ఎక్కడా లేని ఫిష్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు తోమాలపల్లి వద్ద స్థలం కేటాయించి నిర్మాణానికి పూనుకున్నారని చెప్పారు. అదేవిధంగా పట్టణ శివారులోని సర్వే నం.162లో మహిళా సంఘాల ఆధ్వర్యంలో త్వరలోనే పెట్రోల్ బంకును ప్రారంభించనున్నారని అన్నారు. పెబ్బేరు పట్టణ అభివృద్ధికి రూ.15 కోట్ల నిధులను విడుదల చేశారని, డ్రైనేజీలు, సీసీ రోడ్లు, సెంట్రల్ లైటింగ్ కోసం ఆ నిధులను వినియోగించనున్నారని చెప్పారు. ఇవన్నీ చేస్తుంటే పెబ్బేరు అభివృద్ధిని పట్టించుకోవడంలేదని స్థానిక ఎన్నికల స్టంట్ల కోసం బీఆర్ఎస్ నాయకులు రోడ్ల పైకి వచ్చి ధర్నాలు చేయడం సిగ్గు చేటుగా ఉందని విమర్శించారు. ప్రజలు నవ్వుతున్నారని వారి ధోరణిని మార్చుకోవాలని హెచ్చరిక చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి,జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, టౌన్ అధ్యక్షుడు వెంకట్రాములు,నాయకులు యుగంధర్ రెడ్డి,సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# క్వింటాల్ పత్తి 7000 పలికింది...



**జమ్మికుంట, అక్టోబర్ 28( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో క్వింటాల్ కు పత్తికి మంగళవారం రూ 7000 పలికింది.115 వాహనాలలో 1140 క్వింటాల పత్తిని రైతులు అమ్మకానికి తీసుకువచ్చారు.మోడల్ ధర రూ 6,700, కనిష్ట ధర రూ. 6000 పలికింది. సంచులలో కొత్త పత్తిని 22 మంది రైతులు 34 క్వింటాలు విక్రయానికి తీసుకొని వచ్చారు. గరిష్ఠ ధర రూ 6500, మోడల్ ధర రూ 6000,కనిష్ట ధర రూ 5400 కు వ్యాపారులు కొనుగోలు చేశారు.

# భూగర్భ విద్యుత్తు కేబుల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన

**మధిర,అక్టోబర్ 28( మన వార్త):** మధిర పట్టణంలో భూగర్భ విద్యుత్ కేబుల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క భారీ వర్షాలు, తుఫాన్ల సమయంలో కూడా మధిర పట్టణంలోని ప్రజలకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా దిశగా చర్యలు చేపట్టామని రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి,ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు.డిప్యూటీ ముఖ్యమంత్రి మంగళవారం మధిర పట్టణంలో పర్యటించి 27.76 కోట్ల వ్యయంతో భూగర్భ విద్యుత్ కేబుల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా డిప్యూటీ మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్యం నెరవేరాలంటే విద్యుత్ శాఖ చాలా కీలకమని, ప్రతి రంగ అభివృద్ధికి నాణ్యమైన విద్యుత్ సరఫరా కీలకమని అన్నారు. 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రం ఎదగాలని ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని తెలిపారు.పట్టణ ప్రజలకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా అందించాలని లక్ష్యంతో భూగర్భ విద్యుత్ కేబుల్ వ్యవస్థ ఏర్పాటుకు చర్యలు చేపట్టామని, మధిర పట్టణ పరిధిలో ముందస్తుగా 27 కోట్ల 76 లక్షల రూపాయలు ఖర్చు చేస్తూ 3.5 కిమీ 33 కేవి లైన్, 17.3 కిలో మీటర్ల 11కేవి లైన్, 15 కిలోమీటర్ల ఎల్.టీ. లైన్ భూగర్భంలో వేయడం జరుగుతుందని అన్నారు.మధిర సబ్ స్టేషన్ నుంచి ఆత్కూరు రింగ్ రోడ్డు, , వైయస్సార్ విగ్రహం నుండి అంబర్ పేట చెరువు వరకు ప్రస్తుత 11 కేవి ఓవర్ హెడ్ లైన్లను భూగర్భంలో మార్చుటకు ప్రతిపాదించామని, నందిగామ బైపాస్ రోడ్డు హెచ్.పి. పెట్రోల్ బంకు నుండి డంప్ యార్డ్ వరకు భూ గర్భ విద్యుత్తు లైన్ పనులు ప్రతిపాదించామని అన్నారు.భూగర్భ విద్యుత్ లైన్లు వేయడం వల్ల మధిర పట్టణంలో ప్రమాద శాతం తగ్గుతుందని తెలిపారు .ఇందిరా గిరి జల వికాసం క్రింద సోలార్ పంప్ సెట్ల ద్వారా సాగు నీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని,, మహిళా సంఘాలతో రూరల్ ప్రాంతాల్లో విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్పిడిసిఎల్ సిఎండి వరుణ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, రాష్ట్ర హస్తకళల సంస్థ అభివృద్ధి చైర్మన్ నాయుడు సత్యనారాయణ, ఎన్పిడిసిఎల్ ఎస్ఇ శ్రీనివాసాచారి, ఆర్ అండ్ బి ఇఇ తానేశ్వర్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.




# నిజాంపేట మండలంలో పర్యటించిన జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య...



**నిజాంపేట అక్టోబర్ 28( మన వార్త ప్రతినిధి)**నిజాంపేట మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో మంగళవారం జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. గ్రామంలో పారిశుధ్య పనులు పర్యవేక్షించి నర్సరీ,నీ సందర్శించారు.అలాగే వడ్ల కొనుగోలు కేంద్రాలలో సందర్శించి ఈ అకాల వర్షాలకు వరి ధాన్యం తడవకుండా తాటిపత్రిలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. అనంతరం వెంకటాపూర్ కె గ్రామంలో గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించారు.గ్రామంలో ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతకు పాటుపడాలన్నారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపిఓ వెంకట నరసింహారెడ్డి, కార్యదర్శులు కవిత,ప్రేమ, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి బండి సంజయ్ ని కలసిన పాపయ్యపల్లి గ్రామస్తులు...



**జమ్మికుంట, అక్టోబర్ 28( మన వార్త ప్రతినిధి):** కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ని పాపయ్యపల్లి గ్రామస్థులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.జమ్మికుంట మండలం పాపయ్యపల్లి గ్రామానికి చెందిన పలువూరు నాయకులు, గ్రామ ప్రజలు పలు సమస్యలపై కేంద్ర మంత్రి బండి సంజయ్ దృష్టికి తీసుకెళ్లగా వారు సానుకూలంగా స్పందించి సమస్యలను వెంటనే పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారని గ్రామస్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాటర్ ప్లాంట్ చైర్మన్ సంజీవరావు,రాములు,రాకేష్,రాజు,అశోక్,మధు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలి...



**-మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి...**

**నిజాంపేట అక్టోబర్ 28( మన వార్త ప్రతినిధి)**నిజాంపేట మండల కేంద్రంలోని సబ్ మార్కెట్ యార్డులో మంగళవారం వరి కొనుగోలు కేంద్రాన్ని మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి, సందర్శించారు. రైతుల యొక్క వరి కుప్పల తేమశాతం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెంథ తుఫాను ప్రభావంతో వర్షాలు కురిసే అవకాశం ఉంది కావున రైతులు వద్ల కుప్పలపై టార్పాలిన్ లను ముందుగానే సమకూర్చుకొని ధాన్యం తడవకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

## క్రీడలతో ఉన్నత శిఖరాలనుఅధిగమించవచ్చు : కల్వకుర్తి కమిషనర్ మహమ్మద్ షేక్



**కల్వకుర్తి.అక్టోబర్ 28 మన వార్త ప్రతినిధి** కల్వకుర్తి పట్టణం బి.ఎస్.ఎన్.ఎల్. గ్రౌండ్ లో నిర్వహిస్తున్న 58వ ఖోఖో సీనియర్ బాలుర బాలికల క్రీడలను కల్వకుర్తి మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శివరాం ముఖ్య అతిథులుగా పాల్గొని సందర్శించారు.పదిరోజులపాటు సాగి ఈ క్యాంపుకు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వివిధ మండలాల నుంచి విచ్చేసిన విద్యార్థులకువారు శుభాకాంక్షలుతెలియజేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్. డాక్టర్ శివరాం మాట్లాడుతూ ఖోఖో క్రీడాకారులు ఈ పది రోజులు కష్టపడి క్యాంపును విజయవంతం చేయాలని అదేవిధంగా ఈనెల 7న పెద్దపల్లి లో జరిగే రాష్ట్రస్థాయి క్రీడల్లో ప్రతిభ కనబరిచి జిల్లాకు కల్వకుర్తి ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన అన్నారు. కల్వకుర్తిలో నిర్వహిస్తున్న ఈ క్యాంపుకు తన వంతుగా పూర్తి సహకారాన్ని అందిస్తామని ఆయన తెలియజేశారు. అంతకుముందు విద్యార్థులకు సలహాలు సూచనలు అందజేశారు.క్రీడలోఆడేటప్పుడు విద్యార్థులు జాగ్రత్తగా ఆడాలని ఎలాంటి గాయాల పాలు కాకుండా విద్యార్థులు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన ఆకాంక్షించారు. డాక్టర్ శివరాం తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ నేను కూడా చిన్నప్పుడు కోకో ఖోఖో ఆడేవాడినని ఈ క్రీడా అంటే నాకు ఎంతో ఇష్టమని తెలియజేశారు.ఈకార్యక్రమంలో ఆర్గనైజర్ రాజు, నవీన్ పీడీలు పురం చంద్, ప్రకాష్ జగన్ పీఇటి లు, తెలంగాణ ఉద్యమకారులు కూనా స్కైలాబ్, తదితరులు పాల్గొన్నారు.

# దైవ బలం తోడైతే సాధ్యం కానిది ఏదీ లేదు...

**-ఉమా శంకర్ రెడ్డి మన గురుస్వామి మహా పాదయాత్ర బృందం...**

**చేవెళ్ల: అక్టోబర్ 28 ( మన వార్త ప్రతినిధి)**మంగళవారం రోజున అనంతపురం పట్టణానికి చేరువలో ఉన్న శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం గోశాల లో బిక్ష కార్యక్రమం కోసం ఆగడం జరిగింది.



మంగళవారం రోజు బిక్షా కార్యక్రమాన్ని చేవెళ్ల మండలం గుండాల గ్రామానికి చెందిన మాజీ మండల ప్రాదేశిక సభ్యులు కాంతిరెడ్డి వారి ధర్మపత్ని లతా కుమార్తెలు తరుణి, జనని, కుమారుడు సాయి విపుల్ రెడ్డి మహా పాదయాత్ర బృందానికి ఈరోజు అన్నప్రసాద సేవ నిర్వహించారు. స్వాముల అన్నప్రసాద సేవలో పాల్గొనడం కోసం ఒక రోజు ఒక రాత్రి ముందుగానే వచ్చి ఉదయాన్నే మహా పాదయాత్రగా వస్తున్న స్వాములతో పాటు పామిడి శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి వారి ఆలయం నుండి అనంతపురం శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయం వరకు సుమారుగా ఉదయం 27 కిలోమీటర్ల సాయంత్రం పది కిలోమీటర్ల దూరం మాతో కలిసి పాదయాత్రగా రావడం మన సంకల్పం ఉంటే సాధ్యం సాధ్యం కానిది ఏదీ లేదు అని కాంతి రెడ్డి స్వామి వారి వెనకాల వచ్చిన గుండాల గ్రామానికి చెందిన గతంలో మన గురు స్వామి మహాపాదయాత్రలో పాల్గొన్న రాఘవేందర్ రెడ్డి గురు స్వామి, పి యాదిరెడ్డి, టీ రంగారెడ్డి, టీ పాపిరెడ్డి, పి రాఘవేందర్ రెడ్డి, అనంత చారి, ఎండి వాజిత్, శివ సాయి, వినోద్ కుమార్ వీరందరూ స్వాములతో పాటు పాదయాత్ర చేసి స్వామి భక్తిని నిరూపించారు. ఈ సందర్భంగా ఉమా శంకర్ రెడ్డి గురుస్వామి మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం మహా పాదయాత్ర చేస్తున్నాను మా బృందానికి అన్న ప్రసాద సేవ చేయడానికి ఎంతోమంది స్వాములు కానీ ఇలా మాతో పాటు పాదయాత్రలో పాల్గొని మాకు అన్నప్రసాద సేవ అల్పాహార సేవ రెండు కూడా నిర్వహించడం అనేది ఎంతో సంతోషకరమైన విషయమని ఈ విధంగా కూడా స్వాముల సేవలో స్వాములతో పాటు పాల్గొని స్వాములకు సేవ చేసుకోవడం నిజంగా మా పాదయాత్ర బృందానికి గొప్ప బలాన్ని ఇచ్చిందని ఉమాశంకర్ రెడ్డి గురుస్వామి తెలియజేశారు. మరి ఇంతటి సేవా దృక్పథం కలిగి మా అన్నప్రసాద అల్పార సేవలో పాల్గొన్న కాంతి రెడ్డి స్వామి కుటుంబ సభ్యులందరికీ శ్రీ శ్రీ అన్నదాన ప్రభువైన అయ్యప్ప స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కాంతి రెడ్డి స్వామి ముందు ముందు ప్రజాసేవలో మరింత ఉన్నత పదవులను అలంకరించాలని స్వాముల సేవలో ఇదే విధమైన సేవా నిరతితో ముందుకు సాగాలని ఆ శక్తిని భక్తిని శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి వారు వారికి ప్రసాదించి వారి మనోవాంచితాలన్నిటిని నెరవేర్చాలని ఉమ శంకర్ రెడ్డి గురుస్వామి అన్నారు.

# జీవశాస్త్రాలలో నూతన ఆవిష్కరణలపై సదస్సు..

**జమ్మికుంట, అక్టోబర్ 28( మన వార్త ప్రతినిధి):** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ,పి.జి. కళాశాల జంతుశాస్త్ర విభాగము ఆధ్వర్యంలో జీవశాస్త్రాలలో నూతన ఆవిష్కరణలపై మంగళవారం జాతీయ




సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డా. ఓదెలు కుమార్ అధ్యక్షత వహించి విద్యార్థులు ఎప్పుడికప్పుడు జీవశాస్త్ర రంగంలోని మార్పులను నేర్చుకోవాలని సూచించారు. జంతుశాస్త్ర విభాగాధిపతి గణేష్ మాట్లాడుతూ జీవశాస్త్రములో కృత్రిమ మేధస్సు (ఏ ఐ), కొత్త మాలిక్యూల్ డిజైన్ చేయడం, మందుల ప్రభావాన్ని అంచనావేయడం సుస్థిరమైన ఉత్పత్తి విధానాల గురించి వివరించారు. సదస్సులో పాల్గొనిన స్పీకర్స్ విజయపాల్ రెడ్డి మరియు డా.వి. అనిల్ కుమార్ బాక్టీరియాలు, ఈస్ట్ సెల్స్ ద్వారా మనకు కావలసిన పదార్థాలు ఎలా తయారు చేయబడుతాయో, ఏ ఐ ఆధారితత ఔషధ పరిశోధన ప్లాట్ ఫాం, జీనోమిక్ విశ్లేషణ పద్ధతుల గురించి తెలిపారు. అకడమిక్ కో-ఆర్డినేటర్ డా.కె.రాజేంద్రం మాట్లాడుతూ ఇలాంటి సదస్సులు విద్యార్థిని విద్యార్థులకు ఎంతగానో దోహదపడుతాయని సదస్సు నిర్వాహకులను అభినందించారు.జంతుశాస్త్ర అధ్యాపకులు ఎన్. మమత, రమేష్, వృక్షశాస్త్ర అధ్యాపకులు ప్రశాంత్, సాయికుమార్, అరుణ్ పాల్గొని కృతజ్ఞతలు తెలిపారు. ఈ సదస్సులో విద్యార్థులు, వివిధ రకాల విభాగాధిపతులు, అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీసు అధికారుల నెలవారి సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ నరసింహ

**-రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా ప్రయాణ సమయంలో ప్రజలు జాగ్రత్తలు పాటించాలి...**

**-వాహనాలపై నిలబడి ప్రయాణం చేయడం ప్రమాదం...**

**-సీసీటీవీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు,వ్యాపారులు ముందుకు రావాలి...**

**కోదాడ అక్టోబర్ 28(మన వార్త ప్రతినిధి)** సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం పోలీసు అధికారుల నెలవారి సమీక్ష సమావేశం నిర్వహించి గత నెలలో జరిగిన నేరాల స్థితిగతులను సమీక్షించారు అనంతరం కేసు దస్త్రాలను పరిశీలించి సిబ్బందికి



సూచనలు సలహాలు అందించారు. నేర నిరూపణలో సిబ్బంది సాంకేతిక సామర్థ్యం కలిగి ఉండాలి, పిర్యాదులపై త్వరగా స్పందించి సంఘటనా స్థలానికి త్వరగా చేసుకోవాలి, రాత్రిళ్ళు పెట్రోలింగ్ పటిష్టంగా ఉండాలి, కేసులు పెండింగ్ లేకుండా వేగంగా దర్యాప్తు చేయాలి, కేసుల్లో నేరస్తులకు త్వరగా శిక్షలు పడేలా పని చేయాలి, పోక్సో కేసుల్లో, మహిళా సంభంద కేసుల్లో వేగంగా దర్యాప్తు చేసి కోర్టులతో సమన్వయంగా పని చేసి నేరస్తులకు శిక్షలు పడేలా కృషి చేయాలి. పోలీసు పని విభాగాల్లో సమర్థవంతంగా పని చేయాలి, పోలీసు వేగవంతమైన సేవలు అందించినప్పుడే ప్రజల్లో నమ్మకం పెరుగుతుందని అన్నారు. ప్రజలను ఇబ్బందులకు గురి చేసే వారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించవద్దు కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదంలో ఒక్క ప్రాణం కూడా పోకుండా సిబ్బంది పని చేయాలని ఈ సందర్భంగా దిశా నిర్దేశం చేశారు. నిత్యం తనిఖీలు నిర్వహిస్తూ వాహన దారులను ప్రజలను రోడ్డు భద్రత పట్ల అప్రమత్తం చేయాలని సూచించారు. నేరాల నివారణలో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ ఎక్కువ మొత్తంలో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసేలా ప్రజలను, వ్యాపారులను ప్రోత్సహించాలి అని తెలిపినారు.ప్రయాణ సమయంలో ప్రజలు వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ప్రమాదాల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వాహనాలపై నిలబడి ప్రయాణం, ఎక్కువ మంది ప్రయాణం చేయడం ప్రమాదమని గుర్తు చేశారు. అసాంఘిక కార్యకలాపాలకు అక్రమ రవాణాలకు పాల్పడితే అలాంటి వారిని ఉపేక్షించమని హెచ్చరించారు.పని విభాగాల నిర్వహణలో అధికారులకు రివార్డ్స్ అందించడం జరిగింది. స్టేషన్ హౌస్ ఆఫీసర్ పని విభాగాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తూ గత నెలలో కేసుల దర్యాప్తు, ఇన్వెస్టిగేషన్ లో బాగా పని చేసిన కోదాడ పట్టణ ఇన్స్పెక్టర్ శివశంకర్ ను, సూర్యాపేట టూ టౌన్ ఎస్సై శివతేజ ను, అనంతగిరి ఎస్సై నవీన్ కుమార్ లను ఎస్పి గారు అభినందించి రివార్డ్ అనించారు.ఈ సమావేశం నందు జిల్లా అడ్మిన్ అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, సూర్యాపేట డీఎస్పీ ప్రసన్నకుమార్, డిసిఆర్బి డిఎస్పి రవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ హరిబాబు, ఇన్స్పెక్టర్లు శివశంకర్, ప్రతాప్ లింగం, రామకృష్ణా రెడ్డి, చరమందరాజు, నాగేశ్వరరావు, నరసింహారావు, రాజశేఖర్, వెంకటయ్య, సైబర్ సెల్ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ, ఎస్సై లు, ఐటి కోర్ సిబ్బంది, డిసిఆర్బి సిబ్బంది ఉన్నారు.

## మృతురాలి కుటుంబానికి అండగా ఉండి ఆర్థిక సాయం చేసిన కాంగ్రెస్ పార్టీనాయకులు



**కల్వకుర్తి అక్టోబర్ 28 మన వార్త ప్రతినిధి.**తలకొండపల్లి మండలం చుక్కాపూర్ గ్రామంలో 23/10/2025 రోజున వరికుప్పల దేవకమ్మ మరణించడం జరిగింది. అలాగే 27/10/2025 రోజున వరికుప్పల వెంకటమ్మ చికిత్స పొందుతూ మరణించడం జరిగింది.ఒకే గోత్రానికి సంబంధించిన ఇద్దరు వ్యక్తులు మరణించడంతో గ్రామంలోవిషాదఛాయలుఅలముకున్నాయి.ఇరు కుటుంబాల సభ్యులను నేడు గ్రామానికి చెందిన నాయకులుప్రమర్శించి వారికి కుటుంబ సభ్యులకు గౌరీ జువెలర్స్ ఏమిరెడ్డి శ్రీనివాసరెడ్డి మరియు ఆర్ఎన్ఆర్ డెవలపర్స్ ఏమిరెడ్డి పాండురంగ రెడ్డి వాళ్ల తల్లిదండ్రులు కీర్తిశేషులు ఏమి రెడ్డి సుదర్శనమ్మ అల్వాల్ రెడ్డి మరియు ఏమిరెడ్డి భారతమ్మ మాధవరెడ్డి జ్ఞాపకార్థం 10000రూపాయలను అలాగే తలకొ%శీ%డపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి6000రూపాయలు. స్థానిక మాజీ సర్పంచ్ దాసరి కిష్టమ్మ 2000 రూపాయలు ఇరువురి కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో స్థానిక మాజీ ఎంపీటీసీ దాసరి యాదయ్య, మాజీ ఉపసర్పంచ్ జక్కు శ్రీనివాస్ రెడ్డి, మాజీ వార్డ్ సభ్యులు కాలూరి నరసింహ, దిశా రిపోర్టర్ చంద్రకుమార్, వరికుప్పల యాదయ్య,కడారి యాదయ్య, కాలూరి అశోక్, దాసరి విష్ణు,గండికోట వెంకటయ్య, అంజయ్య, మహేందర్, సాయిబాబా, రమేష్, వెంకట్, సంజీవ, జంగయ్య, బన్నీ, వెంకటయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

# నార్త్ పవర్ డిస్ట్రిబ్యూషన్‌కు అరుదైన ఘనత గర్వకారణం




**-డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ...**

**మధిర,అక్టోబర్ 28(మన వార్త):**నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ కు అత్యంత ప్రతిష్టాత్మకమైన రెండు ఐ ఎస్ ఓ సర్టిఫికెట్లు దక్కాయి.ఈ రెండు సర్టిఫికెట్లను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చేతుల మీదుగా మధిర కార్యక్రమంలో 27.76 కోట్లతో భూగర్భ విద్యుత్ కేబుల్ పనులకు శ్రీకారం చుట్టగా ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డికి అందజేశారు.విద్యుత్ పంపిణీ కార్యకలాపాలు, సబ్‌స్టేషన్ల నిర్వహణ, సబ్‌స్టేషన్ నిర్మాణాల్లో అత్యుత్తమ నాణ్యతను గుర్తిస్తూ ఐ ఎస్ ఓ 9001:2015 క్వాలిటీ మేనేజ్మెంట్ సిస్టమ్ సర్టిఫికేట్ ప్రదానం చేయబడిందనీ ఇది ఎంతో గర్వ కారణమని అన్నారు.అదేవిధంగా, ఉద్యోగుల భద్రతపై అనునిత్యం తీసుకుంటున్న చర్యలకు గాను అలాగే విద్యుత్ అధికారుల పల్లె బాట, పట్టణ బాట వంటి కార్యక్రమాలు , భద్రతా నిబంధనలను కచ్చితంగా అమలు చేస్తూ సంస్థ అనుసరిస్తున్న సురక్ష ప్రమాణాలను గుర్తిస్తూ ఐఎస్ఓ 45001:2018 ఆక్యుపేషనల్ హెల్త్ అండ్ సేఫ్టీ మేనేజ్మెంట్ సర్టిఫికేట్ కూడా ప్రదానం చేయబడిందనీ పేర్కొన్నారు.ఈ ప్రతిష్టాత్మక సర్టిఫికేట్లు హెచ్ వై ఎం ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థచే జారీ చేయబడ్డాయి.తెలంగాణలో మొదటిసారిగా ఎన్ పీ డి సి ఎల్ సంస్థ రెండు ఐఎస్ఓ ఐఎస్ఓ(9001అండ్ 45001) సర్టిఫికేట్లను పొందడం ద్వారా కార్యనిర్వహణలో అత్యుత్తమ పని ప్రదేశాల్లో, భద్రత పరంగా ఒక మైలురాయి నిలుస్తుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి,మాజీ శాసనసభ్యులు కొండబాల కోటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# కొనుగోలు కేంద్రాల ధాన్యం ఎప్పటికప్పుడు తీసుకోవాలి

**-రైస్, జిన్నింగ్ మిల్లర్లు వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం...**

**రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ - 28 ( మన వార్త ప్రతినిధి)**ఖరీఫ్ సీజన్ కు సంబంధించి కొనుగోలు కేంద్రాలను ట్యాగ్ చేసిన మిల్లర్లు



ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తీసుకోవాలని ఇంచార్జ్ కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఖరీఫ్ సీజన్ ధాన్యం, పత్తి, మొక్కజొన్న తదితర పంట ఉత్పత్తుల కొనుగోలు ఇతర అంశాలపై జిల్లాలోని రా, బాయిల్డ్ రైస్ మిల్లర్లు, జిన్నింగ్ మిల్లర్లు వివిధ శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయంలోని ఆడిటోరియంలో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనలకనుగుణంగా కొనుగోలు కేంద్రాలను ట్యాగ్ చేసిన మిల్లర్లు రైస్ మిల్లర్లు ధాన్యాన్ని ఎప్పటికప్పుడు దించుకొని ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. కావాల్సిన హమాలీలను సిద్ధంగా ఉంచుకోవాలని, ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. బ్యాంకు గ్యారంటీ, అగ్రిమెంట్లు రెండు రోజుల్లోగా అందజేయాలని సూచించారు. 2024- 25 ఖరీఫ్, యాసంగి సీజన్ సంబంధించిన సీఎంఆర్ గడువులోగా అందించాలని ఆదేశించారు. మిల్లులోని గన్ని సంచులను ఆయా కొనుగోలు కేంద్రాలకు వెంటనే తరలించాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా రైస్ మిల్లర్లు ముందుకు వెళ్లాలని, వాటిని అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. రైస్ మిల్లర్ల ఇబ్బందులను పౌరసరఫరాల శాఖ దృష్టికి తీసుకెళ్తామని పరిష్కరించిన కృషి చేస్తామని స్పష్టం చేశారు.జిల్లాలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు రెండు ఏర్పాటు చేశామని ఆయా ప్రాంతాల రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఇంచార్జి కలెక్టర్ సూచించారు సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డీఆర్డీఓ శేషాద్రి, డీసీఎస్ఓ చంద్ర ప్రకాశ్, డీఏఓ అఫ్జల్ బేగం, డీసీఓ రామకృష్ణ, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, మార్కెటింగ్ శాఖ అధికారి ప్రకాష్, మార్క్‌ఫెడ్ అధికారి హబీబ్, సీసీఐ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మాజి మంత్రి హరీష్ రావు కు పితృ వియోగం...



**జమ్మికుంట, అక్టోబర్ 28( మన వార్త ప్రతినిధి):**మాజీ మంత్రి,సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ రావు మంగళవారం ఉదయం మృతిచెందారు. హైదరాబాద్ లోనీ అంథిమయాత్ర లో జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు పాల్గొని ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, జమ్మికుంట సింగిల్ విండో చైర్మన్ పొనగంటి సంపత్,బీ ఆర్ ఎస్ నాయకులు గందె శ్రీనివాస్,ఇరుముల్ల సురేందర్ రెడ్డి,తోట లక్ష్మణ్ ,బొద్దుల రవీందర్,సమ్మారావు,మొలుగు పూర్ణ చందర్, పర్లపల్లి రమేష్ తదితరులు నివాళులు అర్పించారు.

# తుఫాన్ లో కూడా అంతరాయం లేని విద్యుత్ సరఫరా దిశగా చర్యలు

**-డిప్యూటీ సీఎం, భట్టి విక్రమార్క...**
**-మధిరలో విద్యుత్ రంగం ఆధునీకరణకు నాంది...**
**-27.76 కోట్లతో భూగర్భ విద్యుత్ కేబుల్ పనులకు శ్రీకారం...**

**మధిర,అక్టోబర్ 28(మన వార్త):**భారీ వర్షాలు,తుఫాన్ సమయంలో కూడా మధిర పట్టణంలోని ప్రజలకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా దిశగా చర్యలు చేపట్టామని రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు.డిప్యూటీ సి.ఎం. మంగళవారం మధిర పట్టణంలో పర్యటించి 27.76 కోట్ల వ్యయంతో చేపట్టిన భూగర్భ విద్యుత్ కేబుల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్యం నెరవేరాలంటే విద్యుత్ శాఖ చాలా కీలకమని, ప్రతి రంగ అభివృద్ధికి నాణ్యమైన విద్యుత్ సరఫరా కీలకమని అన్నారు.3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రం ఎదగాలని పాలసీలను రూపొందించుకొని ప్రభుత్వం సీరియస్ గా పని చేస్తుందని తెలిపారు.పట్టణ ప్రజలకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా అందించాలని లక్ష్యంతో భూగర్భ విద్యుత్ కేబుల్ వ్యవస్థ ఏర్పాటుకు చర్యలు చేపట్టామని అన్నారు.మధిర పట్టణ పరిధిలో ముందస్తుగా 27 కోట్ల 76 లక్షల రూపాయలు ఖర్చు చేస్తూ 3.5 కిమీ 33 కేవి లైన్, 17.3 కిలో మీటర్ల 11కేవి లైన్, 15 కిలోమీటర్ల ఎల్.టీ. లైన్ భూగర్భంలో వేయడం జరుగుతుందని అన్నారు.మధిర సబ్ స్టేషన్ నుంచి ఆత్కూరు రింగ్ రోడ్డు, విజయవాడ రోడ్డు లోని హెచ్.పి. గ్యాస్ గోడౌన్ (రెండు వైపులా),వైయస్సార్ విగ్రహం నుండి అంబర్ పేట చెరువు వరకు ప్రస్తుత 11 కేవి ఓవర్ హెడ్ లైన్లను భూగర్భంలో మార్చుటకు ప్రతిపాదించామని,నందిగామ బైపాస్ రోడ్డు హెచ్.పి. పెట్రోల్ బంకు నుండి డంప్ యార్డ్ వరకు భూ గర్భ విద్యుత్తు లైన్ పనులు ప్రతిపాదించామని అన్నారు.భూగర్భ విద్యుత్ లైన్లు వేయడం వల్ల మధిర పట్టణంలో వైర్లు వేలాడకుండా అందంగా కనపడుతుందని, కాలుష్యం,విద్యుత్ ప్రమాదాలు తగ్గుతాయని, రోడ్ల పక్కన మంచి చెట్లు పెంచుకోవచ్చని అన్నారు. భారీ వర్షాలు,తుఫాన్ సమయంలో కూడా మధిర పట్టణంలోని ప్రజలకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా ఉంటుందని డిప్యూటీ సీఎం తెలిపారు.విద్యుత్ అంబులెన్స్ లను ట్రాన్స్ ఫార్మర్ తో సహా అవసరమైన సామాగ్రి, టెక్నిషియన్స్ తో ఏర్పాటు చేశామని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో కనీసం ఒక విద్యుత్ అంబులెన్స్ అందుబాటులో ఉండాలని అన్నారు.విద్యుత్ సమస్యలపై 1912 ద్వారా వచ్చిన ఫిర్యాదులను వెంటనే హాజరు కావడం జరుగుతుందని అన్నారు.ఇందిరా గిరి జల వికాసం క్రింద సోలార్ పంప్ సెట్ల ద్వారా సాగు నీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గ్రీన్ ఎనర్జీ పెంపు లక్ష్యంగా ప్రత్యేక పాలసీ తీసుకొని వచ్చామని, మహిళా సంఘాలతో రూరల్ ప్రాంతాల్లో విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్పిడిసిఎల్ సిఎండి వరుణ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, రాష్ట్ర హస్తకళల సంస్థ అభివృద్ధి చైర్మన్ నాయుడు సత్యనారాయణ, ఎన్పిడిసిఎల్ ఎస్ఇ శ్రీనివాసాచారి, ఆర్ అండ్ బి ఇఇ తానేశ్వర్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# ఎరువుల దుకాణం తనిఖీ చేసిన వ్యవసాయ అధికారి...



**నార్సింగి అక్టోబర్ 28( మన వార్త ప్రతినిధి)**ప్రభుత్వం నిర్దేశించిన ధరలకు మాత్రమే విత్తనాలు విక్రయించాలని నార్సింగి మండల వ్యవసాయ అధికారి భారత్ కుమార్ తెలిపారు. మండల కేంద్రంలోని మంగళవారం పలు ఎరువుల, విత్తనాల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువుల దుకాణాల తనిఖీ లో భాగంగ స్టాకు,అమ్మకం రిజిస్టర్లను, పలు రికార్డులను ఆయన పరిశీలించారు నిలువ ఉన్న స్టాకును పరిశీలించినట్లు తెలిపారు. విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు రసీదు తప్పనిసరిగా అందించాలని, నిర్ణీత ధరలకే విక్రయించాలని అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు తప్పవని ఆయన దుకాణదారులకు సూచించారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపే వాహనదారుల పై చర్యలు




**గజ్వేల్ అక్టోబర్ 28, మన వార్త ప్రతినిధి** డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వారికి 10 వేల రూపాయల జరిమానా విధించడం లేదా ఆరు నెలలు జైలు శిక్ష అమల్లోకి రావడం జరిగింది ఆరు నెలల పాటు డ్రైవింగ్ లైసెన్స్ సస్పెండ్ చేయడం జరుగుతుంది మద్యం సేవించి రెండవసారి వాహనం నడుపుతూ పట్టుపడితే 15 వేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుంది ఈ సందర్భంగా గజ్వేల్ ఏసిపి నరసింహులు మాట్లాడుతూ వాహనదారులకు ప్రజలకు విజ్ఞప్తి ఎట్టి పరిస్థితుల్లో కూడా మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు, మైనర్లు వాహనాలు నడపవద్దని, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దు, తల్లి తండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని సైలెన్సర్ మార్చి వాహనాలు నడపవద్దని సూచించారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని వాహనాలు నడిపేటప్పుడు వ్యక్తిగత భద్రత నియమాలు తప్పకుండా పాటించాలి.పై నిబంధనలు పాటించని వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో నలుగురి వ్యక్తులకు 3 రోజుల జైలు శిక్ష, 800/- రూపాయలు జరిమానా



**-గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి...**

**గజ్వేల్ అక్టోబర్ 28, మన వార్త ప్రతినిధి** గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం గజ్వేల్ పట్టణంలో పిడిచెడ్ రోడ్, క్యాసారం ఎక్స్ రోడ్, తూప్రాన్ రోడ్, ముట్రాజ్ పల్లి రోడ్డు, సంగాపూర్ రోడ్, మరియు ఔటర్ రింగ్ రోడ్డు పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా, నలుగురు వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా మంగళవారం గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ స్వాతి గౌడ్, ముందు హాజరుపరచగా విచారణ చేసి నలుగురి వ్యక్తులకు, 3 రోజుల జైలు శిక్ష, 800 రూపాయల జరిమానా విధించారు జైలు శిక్ష పడిన వారి వివరాలు అంగడి వినోద్, నివాసం గజ్వేల్ పట్టణం సిరిసిల్ల భరత్, నివాసం గజ్వేల్ పట్టణం మహమ్మద్ గౌస్ పాషా, నివాసం రిమ్మనగూడ మహమ్మద్ హాజీ, నివాసం మాసాయిపేట.ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ మురళి మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

## భారీగా వర్షాలు నేపథ్యంలో కాబట్టిజాగ్రత్తలుపాటించండి : కలకొండ నాయకుడు చింతపల్లి వెంకటయ్య గౌడ్



**కల్వకుర్తి.అక్టోబర్ 28 మన వార్త ప్రతినిధి** మాడుగుల మండలం కలకొండ గ్రామం చింతపల్లి వెంకటయ్య గౌడ్ భారీ వర్షాలు కురుస్తున్నంతో ప్రజలకు సూచనలు తెలియజేస్తూ చుట్టుపక్కలవాగులు,కాలువలు,నదులు రిజర్వాయర్లు,చెరువుల వద్దకు వెళ్లొద్దని గ్రామాధికారులు ప్రజలను అప్రమత్తం చేయాలని ఆయన కోరారు అలాగేనీరు అత్యధికంగా ప్రవహిస్తున్న ప్రాంతాల వద్దకు వెళ్లరాదు.నాలాలు,వాగులు ప్రవహిస్తున్న రహదారులు, రోడ్లు ప్రమాదాలకు నిలయాలని అలాంటి వాటిని దాటరాదనిచెట్లకింద పాడైన భవనాల కింద శిథిలావస్థలో ఉన్న భవనాల కింద ఉండకూడదని వర్షాకాలంలో కరెంటు స్తంభాలు ముట్టుకోవద్దని షార్ట్ తగిలే ప్రమాదం ఉందనినడుచుకుంటూ వెళ్లేవారు అండర్ డ్రైనేజ్ మెయిన్ హొల్స్ ఉంటాయి.కాబట్టి జాగ్రత్తలుపాటించండి.వర్షాలకు రహదారులు చిత్తడిగా ఉంటాయి.కాబట్టివాహనాలునెమ్మదిగానడపాలి.అవసరమైతేనే ప్రయాణం చేయాలని కలకొండ చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రతి ఒక్కరూ ప్రమాదాలు కాకుండా పై నిబంధనలు పాటించాలని ఆయన కోరారు.

# పొంగులేటి జన్మదిన సందర్భంగా రక్తదానం చేయడం సంతోషాన్ని ఇచ్చింది



**-డాక్టర్ కోట రాంబాబు....**

**మధిర,అక్టోబర్ 28(మన వార్త):**తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదినోత్సాన్ని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మధిరలో ఘనంగా నిర్వహించారు.మంగళవారం మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ కోట రాంబాబు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.ముందుగా పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన కేక్ ని డాక్టర్ కోట రాంబాబు స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి కట్ చేశారు.అనంతరం కెవిఆర్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో అభిమానులతో కలిసి డాక్టర్ కోట రాంబాబు రక్తదానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,మంత్రి పొంగులేటి జన్మదినం సందర్భంగా నాతోపాటు పార్టీ శ్రేణులు అభిమానులు రక్తదానం చేయటం అభినందనీయమన్నారు.ప్రతి రక్తదాత ఒక ప్రాణదాత అని అన్నారు.రక్తం అనేది ప్రతి ఒక్కరికి అత్యవసర సమయంలో ఎంతో ఉపయోగపడుతుందన్నారు. పొంగులేటి జన్మదిన సందర్భంగా ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహించటం సంతోషాన్ని ఇచ్చిందన్నారు.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రానున్న రోజుల్లో మరింత ప్రజాసేవ చేసే శక్తిని,నిండు నూరేళ్లు భగవంతుడు ప్రసాధించాలని డాక్టర్ రాంబాబు పేర్కొన్నారు.అనంతరం పార్టీ శ్రేణులు అందరూ మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐలూరి వెంకటేశ్వర్ రెడ్డి,యన్నం కోటేశ్వరరావు,కటికల సీతారాంరెడ్డి,అమరవాది సత్యనారాయణ రెడ్డి,యర్రగుంట రమేష్, మొగిలి అప్పారావు, కపిలవాయి సత్యనారాయణ రాజు, బండి వెంకటేశ్వర్లు,జనార్దన్ రెడ్డి,లక్ష్మారెడ్డి,పూర్ణయ్య, సుభాష్,నరసింహారావు, బుర్రా వెంకటనారాయణ, బాధా కృష్ణారెడ్డి, గుండా వీరారెడ్డి, గొడుగు కృష్ణ, నరోత్తమ రెడ్డి, గాలి కృష్ణ, గుండ్ల రత్నబాబు, చిలకా రాజేంద్ర ప్రసాద్, వెంపాటి ప్రభాకర్, షేక్ సలీం తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీటి కొరకు రోడ్డుపై రాస్తారోకో



**వాజేడు అక్టోబర్ 28 మనవార్త** త్రాగునీటి కోసం రోడ్డుపై కాలిబిందాలతో నాగారం గ్రామపంచాయతిలో మహిళలు రాస్తారోకో నిర్వహించారు.నాగారం గ్రామపంచాయతిలో 20 రోజులుగా మంచినీళ్లు రాకపోవడంతో ఆగ్రహించిన జనం కాలి బిందెలతో రోడ్డెక్కారు.బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఎంపీడీవో ఆఫీస్ ఎదురుగా రాస్తారోకో నిర్వహించారు.రాస్తారోకో విషయం తెలుసుకున్న మండల పంచాయతీ అధికారి శ్రీకాంత్ నాయుడు రావడంతో మహిళలు మాట్లాడుతూ గత 20 రోజులుగా త్రాగునీళ్లు రాకపోవడంతో అనేక ఇబ్బందులకు గురి అవుతున్నామని,తాగడానికి కూడా నీళ్లు లేని పరిస్థితి ఎదురైందని, అధికారులకు చెప్పినప్పటికీ ఎటువంటి ప్రయోజనం లేక పోవడంతో రాస్తారోకో నిర్వహించడం జరిగిందని సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, మండిపడ్డారు.ఎంపీఓ మహిళలను సమదాయించే ప్రయత్నం చేయగా ఇన్ని రోజులుగా నీళ్లు రాకుండా అనేక ఇబ్బందులు పడుతూ ఉంటే అధికారులు నిమ్మకు నీరు ఎత్తనట్టుగా ఉండటం మంచి పద్ధతి కాదని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి ప్రశ్నించారు.మరమ్మత్తులను వెంటనే చేయించి 24 గంటలు దాటకుండా నీళ్లు ఇచ్చే లాగా చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరించడం జరిగింది.ఎంపీఓ శ్రీకాంత్ నాయుడు స్పందిస్తూ తక్షణమే చర్యలు తీసుకుంటామని ప్రజలకు ఇబ్బంది కలగకుండా నీళ్లు వచ్చే ప్రయత్నం చేస్తామని చెప్పడంతో రాస్తారోకో విరమించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల యూత్ ప్రెసిడెంట్ ముడిగతిరుపతి యాదవ్,సిరుమర్తి శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ కల్లూరు సతీష్,వెంకట్ రెడ్డి,మీనయ్య ,సాయి,ఎట్టి పాపారావు, మహిళలు జంపాల దేవి,తంగిళ్ళపల్లి ,రమాదేవి శారద ,అనసూర్య, వెంకట నర్సు ఇంకా అనేకమంది మహిళలు పాల్గొన్నారు.

# అర్బన్ బ్యాంక్ భవిష్యత్ వెలిచాల ప్యానెల్ గెలుపుపైనే..!



**కరీంనగర్,అక్టోబర్28( మన వార్త ప్రతినిధి):**కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ఆధ్వర్యంలో అర్బన్ బ్యాంక్ ఎన్నికల బరిలోకి దిగిన నిర్మల భరోసా ప్యానల్ కు రోజురోజుకు అనూహ్యంగా మద్దతు పెరుగుతున్నది. ప్రచారపర్వం వినూత్న రీతిలో కొనసాగుతున్నది. తమ ప్యానెల్ ను ఎందుకు గెలిపించాల్సిన అవసరం ఉందో అర్బన్ బ్యాంక్ మెంబర్లకు ఆకట్టుకునే రీతిలో అవగాహన కల్పిస్తున్నారు రాజేందర్ రావు. దీంతో సీనియర్ నేతలు.. పోటీలో ఉన్నవారు..అర్బన్ బ్యాంక్ మెంబర్లు ఆలోచనలో పడుతున్నారు. ఈ నేపథ్యంలో నిర్మల భరోసా ప్యానల్ కు సంఘీభావం ప్రకటిస్తున్నారు. తాజాగా మంగళవారం నామినేషన్లు వేసి బరిలో నిలిచిన ఇద్దరు రాజేందర్ రావు ప్యానల్ కు మద్దతు ప్రకటించారు. ధరణికోట దామోదర్, యాగండ్ల రవి ఇటీవల అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు నామినేషన్ వేశారు. ధరణికోట దామోదర్, యాగండ్ల రవి ముందుకొచ్చి వెలిచాల రాజేందర్ సమక్షంలో నిర్మల భరోసా ప్యానల్ కు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. వీరితోపాటు సుదీర్ఘ కాలం పాటు కాంగ్రెస్లో పని చేస్తున్న సీనియర్ కాంగ్రెస్ నాయకుడు దిండిగాల మధు తన సంపూర్ణ మద్దతును వెలిచాల రాజేందర్ రావు ప్యానల్ కు ప్రకటించారు. రాజేందర్ రావ్ ఆధ్వర్యంలో అర్బన్ బ్యాంకు అభివృద్ధి చెందుతుందనీ, అభ్యర్థుల వ్యక్తిత్వం గుణగణాలు చూసి మద్దతు ప్రకటించామని ధరణికోట దామోదర్ యాగండ్ల రవి, దిండిగాల మధు పేర్కొన్నారు. రాజేందర్ రావ్ బలపరుస్తున్న ప్యానెల్ కచ్చితంగా గెలిచి తీరుతుందని రాజేందర్ రావు ఆధ్వర్యంలో అర్బన్ బ్యాంకుకు మహర్దశ వస్తుందని వారు ధీమా వ్యక్తం చేశారు. వీరితోపాటు బీర్పూర్ నాగేశ్వరరావు చిలుక హనుమంత రెడ్డి పాల్గొన్నారు. నామినేషన్ వేసిన ఇద్దరు అభ్యర్థులపాటు సీనియర్ కాంగ్రెస్ నేత తమ ప్యానెల్ కు మద్దతు ప్రకటించడం పట్ల రాజేందర్ రావు హర్షం వ్యక్తం చేశారు. తమ ప్యానెల్ గెలుపు దాదాపు ఖాయమైందని సీనియర్ నేతలు.. పోటీలో ఉన్నవారు..అర్బన్ బ్యాంకు మెంబర్ల నుంచి తమకు రోజురోజుకు మద్దతు పెరుగుతున్నదనీ, సపోర్ట్ గా ముందుకు వస్తున్న వారందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నానని పేర్కొన్నారు. తమ ప్యానెల్ గెలుపు అర్బన్ బ్యాంకు మలుపుకు సంకేతమని రాజేందర్ రావు తెలిపారు. తమ ప్యానెల్ గెలుపు పైనే అర్బన్ బ్యాంక్ భవిష్యత్ ఆధారపడి ఉందన్నారు.

## దివ్యాంగులకు సేవ చేయడం అభినందనీయం...



**–జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి...**

**కరీంనగర్,అక్టోబర్28( మన వార్త ప్రతినిధి):**స్వాతంత్ర సమరయోధుల ట్రస్ట్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు సేవలు అందించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.కరీంనగర్ జిల్లా స్వాతంత్ర సమరయోధుల ట్రస్ట్ ఆధ్వర్యంలో తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్ లో నిర్వహిస్తున్న మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాల, వృత్తి విద్యా శిక్షణ కేంద్రానికి నూతన బస్సు ప్రారంభోత్సవం జరిగింది. 26 లక్షల రూపాయలతో శ్రీనిధి క్రెడిట్ కోఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ ఈ బస్సు ను అందజేసింది. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి బస్సును ప్రారంభించి మానసిక విద్యార్థులతో కలిసి ప్రయాణించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మానసిక వికలాంగుల పాఠశాలను, వృత్తి విద్యా కేంద్రాన్ని స్థాపించి ట్రస్ట్ సభ్యులు నిర్విరామంగా దశాబ్దాల పాటు సేవలు అందించడం అభినందనీయమని అన్నారు. దివ్యాంగుల మానసిక వికాసానికి కృషి చేస్తున్న ఉపాధ్యాయులు, సిబ్బంది సేవలను కొనియాడారు.ట్రస్ట్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా స్వాతంత్ర సమరయోధుల ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మానసిక వికలాంగుల పాఠశాలలో 130 మంది విద్యార్థులు చదువుతున్నారని, 40 మంది ఉపాధి పొందుతున్నారని అన్నారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి 136 మందికి కంటి ఆపరేషన్లు చేయించామని తెలిపారు.ఈ సందర్భంగా మానసిక వికలాంగుల పాఠశాల విద్యార్థుల చేసిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో శ్రీనిధి క్రెడిట్ కోఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ డీజీఎం సిహెచ్ వెంకట రెడ్డి, బోర్డు డైరెక్టర్ తిరుమల, ట్రస్ట్ వ్యవస్థాపకులు బి.వెంకటయ్య, ఇతర ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.అనంతరం తిమ్మాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. ఇక్కడ నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళ వైద్య పరీక్షలను గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య మహిళ, ఓపి రిజిస్టర్ ను పరిశీలించారు. గర్భిణీలకు 4 ఏ.ఎన్.సి వైద్య పరీక్షల పట్ల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వారికి కచ్చితంగా నాలుగు ఏ. ఎన్. సి పరీక్షలు అయ్యేలా చూడాలని తెలిపారు. సాధారణ ప్రసవాల ప్రాధాన్యత పట్ల అవగాహన కల్పించాలని తెలిపారు. కలెక్టర్ వెంట జిల్లా వైద్యాధికారి వెంకటరమణ తదితరులు ఉన్నారు.

## నిరుపేద కుటుంబాలను నడ్డి విరుస్తున్న ఎలక్ట్రిసిటీ లైన్మెన్

**జమ్మికుంట ,అక్టోబర్28( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 10వ వార్డులో నిరుపేద కుటుంబమైన ఆనివార్య కారణాల వల్ల ఇంటి యజమాని ఇబ్బందులకు గురికావడంతో కరెంట్ బిల్లు కట్టలేని పరిస్థితిలో వెంకటస్వామి అనే కన్జ్యూమర్ ఎలక్ట్రిసిటీ



మీటర్ నెంబర్ 6002 నరేష్ లైన్మెన్ వచ్చి కరెంటు కట్ చేస్తాం అనడంతో మరి అప్పు చేసి కరెంట్ బిల్లు కడతానని చెప్పి 11500 బిల్లు బకాయి ఉండగా కరెంటు ఆఫీస్ కి పోయి బిల్లు కడదామనే సరికి ఆఫీసు బంద్ ఉన్నది లైన్మెన్ నరేష్ నాకు ఇవ్వండి నేను కడతాను రేపు పొద్దున అని చెప్పడంతో కన్జ్యూమర్ లైన్ మెన్ నరేష్ 7500 రూపాయలు ఫోన్ పే ద్వారా నగదు 2000 రూపాయలు తేదీ జూలై 31 2025 రోజున ఇవ్వడం జరిగింది. కానీ నరేష్ మాత్రం ఆఫీసులో కరెంటు బకాయి ఒక వెయ్యి రూపాయలు మాత్రమే కట్టడం జరిగినది కొన్ని రోజుల తర్వాత ఎలక్ట్రిసి అధికారులు వచ్చి మీ బిల్లు అధికంగా ఉన్నది కరెంటు కట్ చేస్తానని అనడంతో భయాందోళనకు గురై న కన్జ్యూమర్ మీడియాకు సమాచారం ఇవ్వడం జరిగింది ఇప్పటికైనా మా డబ్బులు కరెంట్ బిల్లు కట్టాలని కోరుకుంటున్నాను అని కన్జ్యూమర్ అన్నారు.

### పాల్వంచ నవభారత్ తెలంగాణ బాలికల గురుకుల పాఠశాలలో

## విద్యార్థిని ఆత్మహత్యాయత్నం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 28మన వార్త ప్రతినిధి**పాల్వంచ పట్టణంలోని తెలంగాణ బాలికల గురుకుల పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని మంగళవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. పాఠశాల సిబ్బంది వెంటనే స్పందించి, ఆమెను చికిత్స కోసం ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం పాల్వంచ ఆసుపత్రికి తరలించారు. విద్యార్థిని ఈ అఘాయిత్యానికి పాల్పడటానికి గల కారణం తన తల్లిదండ్రుల వల్ల అప్పుడప్పుడు మనస్థాపానికి గురవుతున్నట్లు విద్యార్థి ఏ ఎస్ ఎన్ 24 న్యూస్ ఆధ్వర్యంలోమాట్లాడింది. ఈ ఆత్మహత్యాయానికి స్కూల్ సిబ్బందికి ఎటువంటి సంబంధం లేదు అంటూ విద్యార్థిని తన చేతి పూర్వకంగా హాస్పటల్లో తల్లిదండ్రుల సమక్షంలో రాసిన ఒక పేపర్ ప్రకటనలో,విద్యార్థిని తెలిపింది. అలాగే పాఠశాల యొక్క సిబ్బంది మరియు ప్రిన్సిపల్ మైథిలి విద్యార్థిని దగ్గరుండి మెరుగైన వైద్యంఅందించి విద్యార్థిని నీ పాఠశాల సిబ్బంది మరియు ఏఎస్ఎ 24 న్యూస్ ఛానల్ ఆధ్వర్యంలో తల్లిదండ్రులకు అప్పగించారు.

## కేసుల విచారణలో జాప్యం సహించేది లేదు ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్

**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 28. ( మన వార్త ప్రతినిధి).**జిల్లాలో కేసుల విచారణలో జాప్యం వహించే అధికారులపై క్రమశిక్షణ చర్యలు తప్పవని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ రోహిత్ రాజు ఐపీఎస్ హెచ్చరించారు. మంగళవారం ఆయన జిల్లా పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఎస్పీ రోహిత్ మాట్లాడుతూ ప్రతి




కేసులో నాణ్యమైన విచారణ (క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్) జరిపి నేరస్తులకు శిక్ష పడేటట్లు చర్యలు తీసుకోవాలని సూచించారు. విచారణలో నిర్లక్ష్యం చూపే అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలోని ప్రతి పోలీస్ అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచిస్తూ, పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. నిషేధిత గంజాయి అక్రమరవాణా, మట్కా, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 'చైతన్యం డ్రగ్స్ పై యుద్ధం' కార్యక్రమంలో భాగంగా గంజాయి రవాణా దారులతో పాటు గంజాయి సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేయాలని ఎస్పీ రోహిత్ రాజ్ స్పష్టం చేశారు. యువత మత్తు పదార్థాల వ్యసనంతో తమ భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని పిలుపునిచ్చారు. స్మార్ట్ సాంకేతికతను వినియోగించి దొంగతనాల పరిశోధన వేగవంతం చేయాలని, నేరస్తులను పట్టుకుని బాధితుల సొత్తును తిరిగి అందేలా చూడాలని సూచించారు. సైబర్ నేరాల విషయంలో ప్రజల్లో అవగాహన కల్పిస్తూ ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. రహదారి ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాలను గుర్తించి సంబంధిత శాఖలతో సమన్వయం చేస్తూ నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించి మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపీఎస్, డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను, మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి, సిఐలు, ఎస్సైలు మరియు జిల్లా పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కూరగాయల మార్కెటా..కల్లు కంపౌండా.!



**–కూరగాయల మార్కెట్టా మందు బాబుల అడ్డాన...**
**–మందు బాటిళ్లు మీక్షర్ పొట్లాలు...**
**–కుక్కలు, అవులు సంచారం...**
**–ప్రజలు అసహనం...**
**–పట్టింపులేని అధికారులు, ప్రజాప్రతినిధులు...**

**జమ్మికుంట, అక్టోబర్ 28( మన వార్త ప్రతినిధి):**కూరగాయల క్రయ విక్రయాలు కొనసాగించడానికి పాత వ్యవసాయ మార్కెట్ ప్రక్కన 1కోటి 40 లక్షల వెచ్చించి అన్ని సౌకర్యాలతో అందుబాటులోకి తెచ్చారు.ప్రారంభంలో కూరగాయలు క్రయ విక్రయాలు సజావుగానే సాగింది.కొంత కాలంగా కూరగాయల అమ్మకం దారులు బొమ్మల గుడి ముందు, ప్రధాన రోడ్డు పక్కన, ఎక్కడ పడితే అక్కడ విక్రయాలు కొనసాగిస్తున్నారు. కూరగాయల మార్కెట్ సముదాయంలో కొందరు మాత్రమే అమ్మకాలు కొనసాగిస్తున్నారు. దీనితో కూరగాయల మార్కెట్ వెలవెల బోతుంది.మందు బాబులకు అడ్డాగా మారింది. మద్యం ప్రియులు మద్యం సేవించి మార్కేట్ ను సిట్టింగ్ గా మార్చేస్తున్నారు.కుక్కలు ఆవులు సంచరిస్తున్నాయి. కుక్కలు కరుస్తాయని కొనుగోలుదారులు భయాందోళనకు



గురవుతున్నారు.మార్కెట్ చెత్తతో నిండి దుర్వాసన వస్తుందని,కూరగాయల మార్కెట్ కల్లు కంపౌండు మదిరిలా తయారవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోట్లు వెచ్చించి కట్టింది ఇందుకోసమేనా అని ప్రజలు ప్రశ్నించున్నారు.ప్రజల సొమ్ము వృథా అవుతుందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎక్కడ పడితే అక్కడ కూరగాయలు అమ్ముతుంటే ట్రాఫిక్ కు అంతరాయం,ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతున్నా,అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.అధికారులు స్పందించి మందుబాబులకు అడ్డాగా కాకుండా సమస్య పరిష్కారం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## దేశీయ మార్కెట్లలో పండుగ

## జోష్ సెన్సెక్స్ 65,400 దాటింది



అక్టోబర్ 26, 2025 : ముంబయి : దేశీయ స్టాక్ మార్కెట్లు పాజిటివ్ మూడ్‌లో కొనసాగుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లలో స్థిరత్వం, అమెరికా వడ్డీ రేట్లపై స్పష్టత రావడం, దేశీయ ఆర్థిక సూచీలు బలంగా ఉండడం మార్కెట్‌లో నూతన ఉత్సాహాన్ని తెచ్చాయి. మదుపర్ల విశ్వాసం పెరిగి, ముఖ్యంగా బ్యాంకింగ్, ఐటీ, రియల్ ఎస్టేట్, ఆటో రంగాల్లో కొనుగోళ్లు గణనీయంగా పెరిగాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 435 పాయింట్లు పెరిగి 65,400 మార్క్ దాటగా, నిఫ్టీ 50 సూచీ 19,580 వద్ద స్థిరపడింది. పెద్ద కంపెనీల షేర్లు బలంగా రాణించగా, చిన్న మరియు మధ్య తరహా స్టాక్స్ కూడా పెరుగుదల దిశలోనే కదిలాయి. టీసీఎస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, రిలయన్స్ ఇండస్ట్రీస్ వంటి దిగ్గజాలు మార్కెట్ వృద్ధికి ఊతమిచ్చాయి. మదుపర్ల దృష్టి ప్రస్తుతం రాబోయే కార్పొరేట్ ఫలితాలపైనే నిలిచింది. దీపావళి సీజన్ డిమాండ్ బలంగా ఉండటం, రిటైల్, ఆటో రంగాల్లో విక్రయాలు ఆశాజనకంగా సాగడం మార్కెట్ మానసిక స్థితిపై సానుకూల ప్రభావం చూపింది. అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గుముఖం పట్టడం కూడా ద్రవ్యోల్బణాన్ని నియంత్రణలో ఉంచుతుందని నిపుణులు పేర్కొంటున్నారు. విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, రాబోయే వారాల్లో మార్కెట్ సానుకూల ధోరణి కొనసాగే అవకాశం ఉంది. ప్రభుత్వ ఆర్థిక విధానాలు, పెట్టుబడి ప్రోత్సాహక చర్యలు, గ్లోబల్ రిస్క్ సెంటిమెంట్ ఆధారంగా సూచీలు మరింత పెరుగుతాయని వారు అంచనా వేస్తున్నారు.

# చెప్పులు లేకుండా నడవడమే ట్రెండ్...



పాటల విషయంలో, వస్తువుల విషయంలో, ఫుడ్ విషయంలో ఇలా చాలా విషయాల్లో కూడా ఓల్డ్ ఈజ్ గోల్డ్ అంటారు. ప్రస్తుతం ఎక్కడికి వెళ్లాలి అన్నా సరే ఇంటికి ఒక బైక్, లేదా కార్ వంటివి ఉన్నాయి. ఇక రోడ్డు మీద బస్ లు, రైల్వే ట్రాక్ లు, విమానాలు చాలా ఉన్నాయి. పైసామే పరమాత్మ అన్నట్టుగా డబ్బులను బట్టి లగ్జరీగా ఉండవచ్చు. కానీ పూర్వం మన భారత దేశంలో ఎవరు ఎక్కడికి వెళ్ళలనుకున్నా కాళ్లతో నడుస్తూనే వెళ్లేవారు. మరి నడవడం వల్ల ఎన్ని ప్రయోజనాలు ఉన్నాయో తెలుసా? రాను రాను నడక పూర్తిగా తగ్గిపోయింది. కేవలం వాకింగ్, జాగింగ్ చేసేవారు మాత్రం పెరిగిపోతున్నారు.అయితే వీటికోసం కూడా ఎన్నోరకాల చెప్పులు, షూస్ అందుబాటులోకి వచ్చాయి.అవసరానికి అనుగుణంగా చెప్పులు, షూలు వచ్చాక డబ్బులు పెట్టి అందమైనవి కూడా కొంటున్నారు. ఇదిలా ఉంటే కాలి నడక ఇప్పుడు కొన్ని ప్రాంతాల్లో ట్రెండ్ గా మారింది. ఒక వ్రతం లాగా దీన్ని పాటిస్తున్నారు అంటే నమ్ముతారా?. కొందరు మార్నింగ్ వాక్ కోసం కాలి నడకని ఎంచుకుంటే.. మరికొందరు చెప్పులు లేకుండా నడవాలి అని కోరుకుంటున్నారు. మన దగ్గర ఇప్పటికే ఇలా చాలా మంది అలవాటు చేసుకున్నారు. ఆరోగ్యం కోసం చాలా మంది పాత పద్దతులనే వాడుతున్నారు. ఇందులో భాగంగా చెప్పులు లేకుండా భూమి స్పర్శను పొందడం అనేది మెల్లిమెల్లిగా మన దేశంలో చాలా మంది అలవాటు చేసుకుంటున్నారు. సామాన్య ప్రజలు మాత్రమే కాదు ప్రముఖులు కూడా ఇదే పని చేస్తున్నారు. ఇప్పుడు కొంతమంది సెలబ్రిటీలు పాదాలతో నడవడం గమనిస్తే ఈ విషయం చాలా అర్థం అవుతుంది. ఇలా ఎవరు ఎక్కడ చెప్పులు లేకుండా నడిచినా వాటి ఉపయోగాలు మాత్రం చాలా ఉన్నాయి అంటున్నారు నిపుణులు.ప్రకృతి స్పర్శను అనుభవించాలి అంటే నేలను తాకాలట. నేల తగిలేలా కాలు కింద పెట్టి భూమికి ఉన్న రకరకాల స్వభావాలు తాకుతూ ఉంటే ప్రకృతితో ఒక బంధం ఏర్పడుతుంది అంటారు ప్రకృతి ప్రియులు. కాలి నడక వల్ల భూమిలోని నెగిటివ్ ఎనర్జీ శరీరంలోకి ప్రవేశిస్తాయి. మన నిత్యం వాడే ఎలక్ట్రానిక్ పరికరాల వల్ల శరీరంలో పేర్కొన్న అయాన్లను ఇవి బ్యాలెన్స్ చేస్తాయి అంటున్నారు నిపుణులు. ఇలా బ్యాలెన్స్ అవడం వల్ల శరీరంలో ఉన్న వాపులు తగ్గుతాయట. ఇలా జరగడం వల్ల నిద్ర కూడా బాగా పడుతుందట. చెప్పులు లేకుండా నడవడం వల్ల పాదాలలో ఉండే నరాలు క్రమబద్ధంగా తాకిడికి గురై దానివల్ల ఒత్తిడి దూరమయ్యే ఛాన్స్ కూడా ఉందట. శరీరం పూర్తిగా సేద తీరిన భావన కలుగుతుంది.ఇలా నడవడం వల్ల రక్త ప్రసరణ బాగా జరుగుతుందని చాలా అధ్యయనాలు చెబుతున్నాయి. పాదంపై ఒత్తిడి పెంచడం వల్ల రక్తప్రసరణలో చురుకుతనం వస్తుంది. తద్వారా గుండె ఆరోగ్యం కూడా పదిలంగా ఉంటుంది.

# పుదీనాతో మొటిమలకు చెక్...



పుదీనా అనేది వేసవిలో ఎక్కువగా ఉపయోగించే ఓ ఔషధం. ఇది ఆహారంలో సువాసన, రుచిని పెంచడమే కాకుండా ఆరోగ్య పరంగా కూడా ఎన్నో ఉపయోగాలను కలిగిస్తుంది.ఇందులో ఉండే చల్లదనం కారణంగా వేసవిలో దీన్ని ఎక్కువగా ఉపయోగిస్తారు. అందుకే చాలామంది ప్రజలు ఖచ్చితంగా తమ వేసవి ఆహారంలో పుదీనాను చేర్చుకుంటారు. అయితే ఇది ఆరోగ్యంతో పాటు మన చర్మానికి కూడా మేలు చేస్తుంది. అలాగే జిడ్డుగల చర్మం లేదా తీవ్రమైన మొటిమల సమస్యలు ఉన్నవారికి పుదీనా చాలా ఉపయోగకరంగా ఉంటుంది. పుదీనాలో క్రిమినాశక లక్షణాలు కనిపిస్తాయి. అందుకే దీన్ని సబ్బు, బ్యూటీ క్రీమ్, క్లెన్సర్ వంటి చర్మ సంరక్షణ ఉత్పత్తులలో ఉపయోగిస్తారు. మీ ముఖం పై పదేపదే మొటిమలు వస్తున్నట్లయితే, మీరు పుదీనాను ఉపయోగించడం ద్వారా ఈ సమస్యకు చెక్ పెట్టవచ్చు. పుదీనాలో మెంథాల్ ఉంటుంది. ఇది శీతలీకరణ లక్షణాలను కలిగి ఉంటుంది. ఈ మూలకం మొటిమలతో సంబంధం ఉన్న ఎరుపు, వాపును తగ్గించడంలో సహాయపడుతుంది. అంతే కాకుండా చర్మం పై మొటిమలకు కారణమయ్యే బ్యాక్టీరియాతో పోరాడే యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు పుదీనాలో ఉన్నాయి. దీనితో పాటు, ఫ్రీ రాడికల్స్‌తో పోరాడడంలో కూడా పుదీనా సహాయపడుతుంది.మొటిమలు, దాని మచ్చలతో ఇబ్బంది పడుతుంటే, పుదీనా, పసుపును ఉపయోగించవచ్చు. 10 నుంచి 15 పుదీనా ఆకులను మిక్స్ చేసి పేస్ట్ లా తయారు చేయండి. దీని తరువాత దానికి చిటికెడు పసుపు వేసి కలపాలి. ఇప్పుడు నీళ్లతో ముఖం కడుక్కుని ప్యాక్ వేసుకోవాలి. సుమారు 15 నిమిషాల తర్వాత మీ ముఖాన్ని కడగాలి. పుదీనా, ముల్తానీ మిట్టి ఫేస్ ప్యాక్ మొటిమల మొటిమలకు కూడా చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఇది ముఖంలోని మురికిని శుభ్రపరుస్తుంది. ఈ ఫేస్ ప్యాక్ చేయడానికి, పుదీనా ఆకులను తీసుకొని దాని పేస్ట్ సిద్ధం చేయండి. ఈ పేస్ట్‌లో పెరుగు, ముల్తానీ మిట్టి వేసి కలపాలి. దీన్ని ముఖం, మెడ పై మాస్క్ లాగా అప్లై చేయండి. అది ఆరిన తర్వాత ముఖానికి మసాజ్ చేసి కడిగేయాలి.

# పొట్టని క్లీన్ చేసే హెల్తీ జ్యూస్లు...



పొట్ట ఆరోగ్యం చాలా ముఖ్యం. పొట్ట ఆరోగ్యంగా ఉంటే ఎలాంటి సమస్యలు రావు. పొట్ట ఆరోగ్యంగా ఉండాలంటే ఖచ్చితంగా కొన్ని హెల్తీ జ్యూస్ లు తాగాలి. ఇది అనేక రకాల పనులను నిర్వర్తిస్తుంది. పిత్త రసాన్ని ఉత్పత్తి చేస్తుంది. రక్తాన్ని శుభ్ర పరుస్తుంది.అవేంటో ఇప్పుడు మనం తెలుసుకుందాం.పాలకూరలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి లివర్‌ను డిటాక్సిఫై చేస్తాయి. యాంటీ ఆక్సిడెంట్లు లివర్‌ను కాపాడుతాయి. అలాగే శరీరాన్ని శుభ్ర పరుస్తాయి. కనుక రోజూ పాలకూర జ్యూస్‌ను కూడా తాగవచ్చు. అయితే ఇందులో నిమ్మరసం కలిపి తాగాల్సి ఉంటుంది. ఇక రోజూ నెయ్యిని తీసుకుంటున్నా కూడా లివర్ శుభ్రంగా మారుతుంది. నెయ్యిలో యాంటీ ఇన్‌ఫ్లామేటరీ లక్షణాలు ఉంటాయి. అందువల్ల లివర్ వాపులకు గురి కాకుండా చూస్తాయి. లివర్‌ను ఆరోగ్యంగా ఉంచుతాయి.క్యారెట్ జ్యూస్ లివర్‌కు చాలా మేలు చేస్తుంది. క్యారెట్లలో బీటా కెరోటిన్ ఉంటుంది. ఇది మన శరీరంలో విటమిన్ ఎ గా మారుతుంది. ఇది లివర్‌కు ఉపయోగకరంగా ఉంటుంది. ఇది లివర్‌ను దెబ్బ తినకుండా చూస్తుంది. జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. శరీరాన్ని డిటాక్సిఫై చేస్తుంది. ఇక బీట్‌రూట్ జ్యూస్‌ను తాగినా కూడా లివర్ ఆరోగ్యంగా మారుతుంది. ఇందులో పొటాషియం, ఫైబర్, మాంగనీస్, విటమిన్ ఎ, సి ఉంటాయి. బీట్‌రూట్‌లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు రక్తాన్ని శుభ్రం చేస్తాయి. లివర్‌ను ఆరోగ్యంగా ఉంచుతాయి. కనుక రోజూ బీట్‌రూట్ జ్యూస్‌ను తాగినా కూడా లివర్ శుభ్రంగా ఉంటుంది.జీర్ణక్రియలను సజావుగా నిర్వహిస్తుంది. శరీరంలో అవసరమైన విటమిన్లు, మినరల్స్‌ను నిల్వ చేయడంలో సహాయం చేస్తుంది. ఆహారం సరిగ్గా తీసుకోకపోయినా లేదంటే అస్తవ్యస్తమైన జీవనశైలి అయినా లివర్ దెబ్బ తింటుంది. ఈ క్రమంలోనే దెబ్బ తిన్న లివర్‌ను మళ్లీ పునరుద్ధరించాలి. లేదంటే ఇబ్బందులు వస్తాయి. ఇక లివర్‌ను ఆరోగ్యంగా ఉంచేందుకు పైన తెలిపిన కూరగాయలు, ఆకుకూరల జ్యూస్లు ఎంతగానో ఉపయోగపడతాయి. వీటిని తీసుకోవడం వల్ల లివర్‌ను ఆరోగ్యంగా ఉంచవచ్చు. ఇవి శరీరం నుంచి విషాన్ని బయటకు పంపిస్తాయి. కాలేయాన్ని బాగా శుభ్రపరుస్తాయి

# వేడి పాలు తాగుతున్నారా?



పాలు అంటే ఇష్టపడని వారు ఎవరు ఉంటారు. చాలా మంది ఉదయం లేవగానే పాలు తాగుతుంటారు. ఇందులో చాలా పోషకాలు ఉంటాయి కూడా. పాలు తాగడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి.ముఖ్యంగా పాలు తాగడం వల్ల ఎముకలకు బలం అంటారు నిపుణులు. ఇందులో ఉండే కాల్షియమే దీనికి ప్రధాన కారణం. అయితే వేసవిలో పాలు తాగితే వేడి అంటారు కొందరు. అందుకే వేసవి లో పాలు తాగడమే మానేస్తుంటారు. ఇంతకీ ఎండాకాలంలో పాలు తాగవచ్చా లేదా? అనే వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం. పాల వల్ల అసిడిటీ కలుగుతుందట. అందుకే ఖాళీ కడుపున పాలు తాగవద్దు అంటారు నిపుణులు. ఖాళీ కడుపుతో పాలు తాగాలి అనుకుంటే ఖచ్చితంగా దానితో ఏదైనా నట్స్ తినండి. దీని వల్ల మీ కండరాలను బలంగా మారుతాయి. ఇక వేసవిలో, చల్లని పాలు తాగడం అలవాటు చేసుకోండి. ఎందుకంటే వేడి పాలు తాగడం వల్ల కడుపు సంబంధిత సమస్యలు వస్తాయి అంటున్నారు నిపుణులు. అందుకే వేసవిలో వేడి పాలకు బదులుగా చల్లని పాలు అలవాటు చేసుకోవాలి. దీని వల్ల శరీరం చల్లగా ఉంటుంది. ఇక చలికాలంలో గోరువెచ్చని పాలు తాగవచ్చు.ఇక చాలా మంది వ్యాయామం, వర్కౌట్లు చేసిన తర్వాత లేదంటే ముందు పాలు తాగుతుంటారు. ఇలా చేయవద్దు అంటున్నారు నిపుణులు. అలా కాకుండా వ్యాయామం పూర్తైన అరగంట తర్వాత మాత్రమే పాలు తాగాలట. దీంతో శరీరానికి పోషకాలు అందుతాయి. జలుబు లేదా ఫ్లూ వంటి సమస్యలు ఉంటే చల్లని పాలు తాగకుండా గోరువెచ్చని, వేడి పాలు తాగాలి. దీంతో మీరు గొంతు నొప్పి నుండి ఉపశమనం పొందుతారు. కొందరికి పడుకునే ముందు పాలు తాగే అలవాటు ఉంటుంది. అయితే చలికాలంలో మాత్రం గోరువెచ్చిన పాలనే తాగాలి. ఇది శరీరాన్ని వెచ్చగా ఉంచడంలో సహాయం చేస్తుంది. చలి నుండి రక్షిస్తుంది. వేడి పాలు జీర్ణ సమస్యలు, కడుపు నొప్పి, గ్యాస్ నుంచి దూరంగా ఉంచుతాయి. నిద్రలేమి ఉంటే, రాత్రిపూట గోరువెచ్చని పాలు తీసుకోవడం వల్ల నిద్ర వస్తుందట. పాలలో ఉండే అమినో యాసిడ్లు సెరోటోనిన్ , మెలటోనిన్‌లను నియంత్రించి నిద్ర పోయేలా చేస్తాయి పాలు.

## చిరు చిత్రంలో తమిళ స్టార్ మెగాస్టార్-కార్తి మల్టీస్టారర్...?



**– బాబీ కొల్లి ప్రాజెక్ట్‌పై హాట్ అప్‌డేట్...**

**హైదరాబాద్, అక్టోబర్ 27 :**'వాల్తేరు వీరయ్య' వంటి బ్లాక్‌బస్టర్ విజయం తర్వాత, మెగాస్టార్ చిరంజీవి మరియు దర్శకుడు బాబీ కొల్లి (కేఎస్ రవీంద్ర) కాంబినేషన్‌లో రాబోయే తదుపరి చిత్రంపై సినీ అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన నటీనటుల ఎంపిక విషయంలో ఇటీవల ఒక ఆసక్తికరమైన వార్త మీడియాలో చక్కర్లు కొడుతోంది. ఈ చిత్రంలో కథానాయకుడిగా కాకుండా, తమిళ అగ్ర నటుడు కార్తి ఒక పూర్తిస్థాయి కీలక పాత్రలో నటించబోతున్నట్లు సినీ వర్గాల సమాచారం. అయితే, ఈ విషయంలో చిత్ర నిర్మాణ సంస్థ నుండి గానీ, నటుల నుండి గానీ ఎటువంటి అధికారిక ధృవీకరణ రాలేదు. తమిళంలో విభిన్నమైన పాత్రలు, విజయాలతో దూసుకుపోతున్న కార్తికి, చిరంజీవి చిత్రంలో నటించే అవకాశం రావడం తెలుగు అభిమానులకు సంతోషాన్ని కలిగిస్తోంది. కార్తికి తెలుగులో కూడా మంచి మార్కెట్ ఉన్నప్పటికీ, ఇప్పటివరకు ఆయన నటించిన చిత్రాలన్నీ తమిళం నుండి అనువాదమైనవే. ఒకవేళ ఈ వార్త నిజమైతే, మెగాస్టార్ చిత్రంతో 'స్ట్రైట్ తెలుగు' చిత్రంలో నటించిన అరుదైన అవకాశం కార్తికి దక్కుతుంది. ఈ పాత్ర కామెడీ, యాక్షన్ మేళవింపుతో కూడిన ఫుల్ లెంగ్త్ రోల్ అయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. అభిమానుల్లో అంచనాలు రెట్టింపు చిరంజీవి మరియు కార్తి కాంబినేషన్‌లో ఒక మల్టీస్టారర్ లాంటి చిత్రం రూపుదిద్దుకుంటుందనే వార్త మెగా అభిమానుల అంచనాలను మరింత పెంచింది. దర్శకుడు బాబీ కొల్లి గతంలో 'వాల్తేరు వీరయ్య' ద్వారా చిరంజీవిలోని మాస్ యాంగిల్‌ను విజయవంతంగా చూపించారు. ఇప్పుడు కార్తి వంటి టాలెంటెడ్ నటుడిని కీలక పాత్రకు ఎంపిక చేస్తే, అది సినిమాకు మరింత బలం చేకూర్చుతుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ ప్రాజెక్ట్ షూటింగ్ త్వరలోనే మొదలుకానుండగా, కార్తి పాత్రపై చిత్ర బృందం ఇచ్చే అధికారిక ప్రకటన కోసం సినీ ప్రేమికులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## తిరిగి వస్తున్న 'బాహుబలి'!




**–రెండు భాగాలూ కలిపి 'ది ఎపిక్'గా రీ-రిలీజ్... ప్రపంచవ్యాప్తంగా అక్టోబర్ 31న ప్రదర్శన...**

**హైదరాబాద్, అక్టోబర్ 27:**ప్రపంచవ్యాప్తంగా భారతీయ సినిమా స్థాయిని పెంచిన అద్భుత దృశ్యకావ్యం, దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి రూపొందించిన 'బాహుబలి' ఫ్రాంచైజీ తిరిగి థియేటర్లలో సందడి చేయనుంది. ఈసారి రెండు భాగాలనూ కలిపి, రీ-ఎడిట్ చేసి, మెరుగైన క్వాలిటీతో 'బాహుబలి: ది ఎపిక్' (%దీఱ్ఱుప్ట్రబఝొశ్రీఱ: ఇప్ట్రవ జుజూఱఎ%) పేరుతో ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. బాహుబలి కథను ఒకే సినిమాలో ఆసాంతం చూసే అవకాశం కల్పించేందుకు ఈ ప్రత్యేక ఎడిషన్‌ను సిద్ధం చేశారు. ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా అక్టోబర్ 31న గ్రాండ్‌గా రీ-రిలీజ్ కానుంది. 'బాహుబలి: ది ఎపిక్' విడుదల కోసం ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా విదేశీ ప్రేక్షకుల కోసం మేకర్స్ ఒక ప్రత్యేక నిర్ణయం తీసుకున్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ప్రధాన విడుదల తేదీ కంటే రెండు రోజుల ముందే, అంటే అక్టోబర్ 29 నుంచే ప్రీమియర్ షోలు ప్రారంభం కానున్నాయి. ఈ నిర్ణయం ద్వారా విదేశీ సినీ మార్కెట్‌లో ఈ రీ-రిలీజ్‌కు మరింత బూస్ట్ లభిస్తుందని చిత్ర బృందం భావిస్తోంది. ఈ చిత్రానికి సంబంధించిన అడ్వాన్స్ బుకింగ్స్‌కు కూడా భారీ స్పందన వస్తోంది. ఈ చిత్రం యొక్క రీ-రిలీజ్ మెగాస్టార్ చిరంజీవి అభిమానులకు ఎంత ఉత్సాహాన్ని ఇస్తుందో, ప్రభాస్ అభిమానులకు అంతకు మించిన పండుగ వాతావరణాన్ని తెస్తోంది. 'బాహుబలి' చిత్రంతోనే ప్రభాస్ 'పాన్ ఇండియా స్టార్'గా ఎదిగారు. ఈ ఎపిక్ రీ-రిలీజ్ ద్వారా, దేశవ్యాప్తంగా ఉన్న ప్రభాస్ అభిమానులు మరోసారి తమ అభిమాన నటుడిని బిగ్ స్క్రీన్‌పై చూడడానికి ఉవ్విళ్లూరుతున్నారు. ఈ ప్రత్యేక ఎడిషన్ కూడా కొత్త రికార్డులను సృష్టిస్తుందని సినీ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

## శ్రేయస్ అయ్యర్‌కు గాయంతో ఆసుపత్రి చేరిక



**అక్టోబర్ 26, 2025 : ముంబై :** ఆస్ట్రేలియాతో జరిగిన మూడో వన్డేలో భారత బ్యాట్స్‌మన్ శ్రేయస్ అయ్యర్‌కు గాయమైంది. సిడ్నీ మైదానంలో ఫీల్డింగ్ చేస్తుండగా వేగంగా వచ్చే బంతిని ఆపే ప్రయత్నంలో ఆయన విరిగిపడ్డాడు. ఈ సమయంలో ఛాతీ వద్ద బలంగా తగిలిన బంతి కారణంగా తీవ్రమైన నొప్పితో బాధపడుతూ మైదానం విడిచి వెళ్లాల్సి వచ్చింది. వెంటనే వైద్య సిబ్బంది ఆయన్ను సమీప ఆసుపత్రికి తరలించారు. వైద్య పరీక్షల అనంతరం "స్ప్లీన్ లేసరేషన్" అనే గాయమని నిర్ధారించారు. ఇది అంతర్గత అవయవ గాయం కావడంతో వైద్యులు మరికొన్ని రోజులు విశ్రాంతి అవసరమని సూచించారు. బీసీసీఐ ప్రతినిధులు ఈ సంఘటనపై స్పందిస్తూ, అయ్యర్ ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉందని, పూర్తి స్థాయిలో కోలుకునేందుకు సమయం పట్టవచ్చని తెలిపారు. భారత జట్టు యాజమాన్యం ఆయన స్థానంలో ఎవరు రానున్నారనే విషయాన్ని ఇంకా ప్రకటించలేదు. రాబోయే టెస్ట్ సిరీస్‌కి అయ్యర్ అందుబాటులో ఉంటారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గత ఏడాది నుంచి పలు గాయాలతో ఇబ్బంది పడుతున్న ఆయనకు ఇది మరో దెబ్బగా మారింది. క్రికెట్ అభిమానులు సోషల్ మీడియాలో ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నారు. "గెట్ వెల్ సూన్ అయ్యర్" అనే హ్యాష్‌ట్యాగ్ ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది.

## 2025-26 రంజీ ట్రోఫీ ఘనంగా ప్రారంభం




**అక్టోబర్ 25, 2025 : ముంబై :** భారత దేశీయ క్రికెట్ ప్రతిష్ఠాత్మక టోర్నమెంట్ రంజీ ట్రోఫీ 2025-26 సీజన్ ఘనంగా ముంబైలో ప్రారంభమైంది. ఈ టోర్నమెంట్ అక్టోబర్ 25న ప్రారంభమై వచ్చే సంవత్సరం ఫిబ్రవరి వరకు కొనసాగనుంది. బీసీసీఐ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ సీజన్‌లో దేశంలోని 38 రాష్ట్ర జట్లు పాల్గొంటున్నాయి. ప్రారంభ మ్యాచ్‌లో ముంబై జట్టు బరోడాపై బలమైన స్థితిలో నిలిచింది. ముంబై కెప్టెన్ అజింక్య రహానే అర్ధశతకం సాధించి జట్టుకు శుభారంభం అందించాడు. బరోడా బౌలర్లు కష్టపడినా ముంబై టాప్ ఆర్డర్‌ను అడ్డుకోలేకపోయారు. టోర్నమెంట్‌లో తొలి రోజే పలు జట్ల మధ్య ఉత్కంఠభరిత పోటీలు చోటుచేసుకున్నాయి. ఢిల్లీ జట్టు ఉత్తరప్రదేశ్‌పై బలమైన ఆటతీరును ప్రదర్శించగా, తమిళనాడు జట్టు ఒడిశాపై ఆధిపత్యం చాటుకుంది. యువ బౌలర్లు అద్భుతమైన స్పెల్స్‌తో ఆకట్టుకున్నారు. బీసీసీఐ అధ్యక్షుడు రాజీవ్ శుక్లా ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతూ, "రంజీ ట్రోఫీ భారత క్రికెట్ పునాది. ఈ టోర్నమెంట్ ద్వారా అనేకమంది అంతర్జాతీయ ఆటగాళ్లు తయారయ్యారు. యువత ఈ వేదికను పూర్తిగా ఉపయోగించుకోవాలి" అని తెలిపారు. రంజీ ట్రోఫీ ఫార్మాట్ ప్రకారం, జట్లు నాలుగు జోన్‌లుగా విభజించబడ్డాయి. ప్రతి జట్టు లీగ్ దశలో ఆరు మ్యాచ్‌లు ఆడి, అత్యధిక పాయింట్లు సాధించిన జట్లు నాకౌట్ దశకు అర్హత సాధిస్తాయి. ఫైనల్ మ్యాచ్ ఫిబ్రవరి నెలలో బెంగళూరులో జరగనుంది. దేశీయ క్రికెట్ ప్రేమికులు ఈ సీజన్‌పై భారీ అంచనాలు పెట్టుకున్నారు. రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్ వంటి స్టార్ ఆటగాళ్లు తమ రాష్ట్ర జట్ల తరపున ఆడే అవకాశం ఉందని సమాచారం. దీంతో ఈ సీజన్ రంజీ ట్రోఫీ మరింత ఉత్కంఠభరితంగా మారనుంది.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com